Regd. No: H/NL 18 ఏడ్రపతి 50 పైసలు శుక్రవారం 29-10-76

మొన్న పండించు రైతులకు
శుభవార్త!
మానవ్ద ఆత్మదిక దిగుబడినిచ్చు
మొన్న C. S. H-1, C. S. H-5
వంగి, కాటా, మహికా పత్రనములు
హోల్‌సేల్‌గాను, రిపైలుగాను
విక్రయించబడును.
M/s రామకృష్ణ ఫర్టిలైజర్స్
17/68, ట్రంకురోడ్డు – నెల్లూరు-1
(క్రైస్తా పోలీస్ స్టేషన్ వక్కన)

# ప్రభాత వైభవం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 44

నెల్లూరు రంగమహల్
క్రొత్తహాల్‌లలో
అక్టోబరు 29 నుండి
ఉదయం ఆటతో ప్రారంభం
రోజా 4 ఆటలు
త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి
"భలేదొంగలు"
(కలర్)
కృష్ణ, మంజుల.

# జిల్లా రాజకీయాల్లో ఒక గృహచ్ఛిద్రం!

అనం వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డి గార్ల మధ్య విభేదాలు పొడసూపాయా? వారిలో రక్తకలరలిగాయా? రాజకీయాల్లో వారు భిన్నమార్గావలంబులైనారా? ఇది గృహచ్ఛిద్రమా? ఇంకాలోతైన దీనికా? పర్యవసానమేమి?


-ఇవీకల జిల్లాలో రాజకీయోపజీవులు ఈ ప్రశ్నలతో సమాధానాలు దొరకక సతమతమవుతున్నారు. వీరిమధ్య విభేదాలనుగూర్చి చాలకాలంగావదంతులున్నాయి, అవి దట్టమైనాయి. ఎక్కడబట్టినా, ఎవరినోట బట్టినా యిదేమాట, యిదేకాలక్షేపం. కాని నిజమా అబద్ధమా అని చెప్పగలవారెవరు? తేల్చగలవారెవరు? అందువల్లనే యిప్పటివరకు ఈవదంతులు గుసగుసలు రూపంలోవున్నాయి. మొన్న వరదసహాయ సభలో యిరువురిపైళ్ళకులు చూచినతర్వాత, పాత సన్నివేశాలను నెమరువేసుకుంటే, యిద్దరిమధ్య విభేదాలు నిజమేనాలు నమకోవలసివస్తున్నది.

ఆ సమావేశంలో సంజీవరెడ్డి వెంకటరెడ్డిని బహిరంగంగానే వ్యతిరేకించాడు. ఈయన జగన్నాథరెడ్డిని, అయన శ్రీనివాసులరెడ్డిని సమర్థించడంకాదు; సహాయసంఘాన్ని నియమించడానికి మంత్రికి అధికారమిస్తామని శ్రీనివాసులరెడ్డి ప్రతిపాదిస్తే, సంజీవరెడ్డి తిరస్కరించాడు, కమిటీకో అయనకు సంబంధంలేదన్నాడు. ఇదివరకెప్పుడైనా ఈ విధంగా జరిగిందా? వెంకటరెడ్డిని సంజీవరెడ్డి కాని, సంజీవరెడ్డిని వెంకటరెడ్డికాని బహిరంగంగా వ్యతిరేకించి ఎరుగుదురా? అసాధారణమైన వారి భిన్నవైఖరులే, వారిమధ్య విభేధాలున్నాయనడానికి ప్రత్యక్ష సాక్ష్యమనే నిర్ధారణకు వచ్చారు రాజకీయనాయకులు. ఇదేకాదు; మొన్న తుపాను, వరదల సందర్భంలో కూడా వీరు భిన్న మార్గావలంబులైనారు. సూళ్ళూరుపేట, గూడూరు ప్రాంతం వరదల్లో మునిగిపోయిందనగా

—కారన 7 వ పేజీ



ఏరు ఊరు ఒకటిగా ఉప్పులు తెంచుకొని ప్రవహిస్తున్న స్వర్ణముఖినది — వాకాడువద్ద దృశ్యం.



# నవంబరు 5 తేది

ఉదయం ఆటతో ప్రారంభం

నెల్లూరు వినాయకహాలులో

శివప్రసాద్ మూవీస్‌వారి

# ఒకదీపం వెలిగింది

దర్శకత్వం:
శింగితం శ్రీనివాసరావు

సంగీతం:
ఎస్. రాజేశ్వరరావు

రంగనాథ్, జగ్గయ్య, గుమ్మడి,
అల్లు రామలింగయ్య, సారథి,
చంద్రకళ, జయ, విజయభాను

నెల్లూరుజిల్లా రిలీజ్

శ్రీ రంగనాథ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

పాతవారివిధి - నెల్లూరు-1.

## కనుపించుటలేదు

మా అబ్బాయి వల్లంరెడ్డి శివయ్య 21-10-76 తేది గురువారం మా స్వగ్రామము నుండి తప్పిపోయినాడు. వయస్సు 22 సం. 5½ అ. ఎత్తు నలుపురంగు, తప్పిపోయినపుడు తెల్లపంచ, తెల్లచొక్కా వేసుకొనివున్నాడు వచ్చీరానిమాటలు మాట్లాడగలడు, మనం చెప్పింది గ్రహించగలడు. అబ్బాయి ఆచూకీగాని, పట్టియిచ్చినగాని తగినబహుమతి యిస్తాము.

ఇట్లు,

**వల్లంరెడ్డి మాధవరెడ్డి**

పొక్కెపాళెం (పోస్టు)

నెల్లూరు తాలూకా, జిల్లా.

— వేలం ప్రకటన —

రాజమండ్రి సబార్డినేటు జడ్జి కోర్టులో

**E P 154/76 O S 1670/70**

Between—

నన్న శ్రీ వెంకట సూర్య రంగదాసు

—డి హో. (వాది)

Vs

1) కర్రా మల్లికార్జునరావు 2) ఈ వెంకట రంగారావు, మైనరు గార్డియను తండ్రి–కర్రా మల్లికార్జునరావు (D-1 Appointed guardian as order dt. 25-6-70 on IA 404 of 7o) 3) వీరెం నాగేశ్వరరావు.

—జె: డి. లు. (ప్రతివాదులు)

ఈ దిగువ షెడ్యూలు దాఖలా వ్రతివాదుల తాలూకు స్థిరాస్థిని 14-12-1976 తేదిని పై కోర్టువారివలన ఉదయం 11 గంటల లగాయితు వేలం వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును.

— షెడ్యూలు —

తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి సబ్ రిజిస్ట్రారు యిలాకా, రాజమండ్రిబస్తీ, రత్నావాడవు పేటలో వున్నటువంటిన్నీ, మున్సిపల్ 13 వ వార్డులో డోరు నెం 13-195 రుకు సరియైన కొత్తనెం 29-3-11 రు గల మేడ, అందలి స్థలముకు హద్దులు–

[తూ] మున్సిపల్ సందు [ద] గోళ్ళ బాలమ్మగారి తాలూకు, ఉడత్తు నారాయణమూర్తిగారు క్రయం పొందినట్టి స్థలము కొంత, గోళ్ళ బాలమ్మగారిస్థలం కొంత [ప] మున్సిపల్ సందు స్థలము [ఉ] మున్సిపల్ సందుస్థలం ఈహద్దుల మధ్యస్థమైన డ. గ, 167 (ద, మీ 139-67) స్థలం, యిందలి రెండు అంతస్థుల మేడ, అనగా పైభాగము, దిగువ భాగము, ముందు అరుగులు, నాలుగు వైపులా గోడలు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అలమరలు, నీటికుళాయి, ఎలక్ట్రిక్ ఫిటింగ్స్ యావత్తుమెంటు హక్కులు సహా–

—గుండు నరసింహశాస్త్రి,

డి. హో. తరపు అడ్వకేటు

జమీన్‌రైతు

శ్రీ నళ కార్తీక శుద్ధ సప్తమి

29-10-1976 శుక్రవారం

## వరదబాధితులకు సహాయం

15–17 తేదుల తుపాను నెల్లూరు జిల్లాలో ఎంత బీభత్సం కల్గించిందీ క్రమంగా వస్తున్న వార్తలను వింటుంటే గుండె పగులుతున్నది. ఆ వానను అతివృష్టిక్రింద తేలిగ్గా అనుకున్నాంకాని, యింత విలయతాండవం చేసిందని వూహించలేదు. చెరువులు తెగాయి, పైర్లు నాశనమయ్యాయి, పొలాలు పనికిరాకుండా పోయ్యాయి, ప్రాణనష్టంకూడా జరిగింది. ఈ నష్టాలన్నీ ఒకఎత్తు, కూలిపోయిన యిండ్ల నష్టం ఒకఎత్తు అనుకోవలసి వస్తున్నది. జిల్లాలో నేలమట్టమైన యిండ్ల సంఖ్య– తాత్కాలిక అంచనాలప్రకారమే–16 వేలు! సమగ్ర సేకరణ జరిగితే ఈ సంఖ్య మరింత ఎక్కువగా వుండినా ఆశ్చర్యంలేదు.

తిండి గుడ్డ నీడ మానవ ప్రాథమిక అవసరాలు. ఈ మూడింటిలోకూడా నీడ మరీముఖ్యమైనది. తిండికి అడుక్కుతిన్నా, ఉండేదానికి గుడిసైనావుండితీరాలి. అందువల్ల కూలిపోయిన యిండ్ల పునరుద్ధరణకు సహాయం జరగాలి. పడిపోయిన యిండ్లన్నీ మట్టిగోడల పూరిళ్ళు; అంటే పేదవారివన్నమాట. ఆ నిరుపేదలకు ఆ పూరిళ్ళే భూరిభవనాలు, దివ్యసౌధాలు. పేదవాడి పూరిల్లంటే అతని సర్వస్వం అన్నమాట. అటువంటి సర్వస్వాన్ని 16 లవేల కుటుంబాలు కోల్పోయాయంటే, వారి దీనస్థితి, వారి హృదయావేదన ఎంత దయనీయమో వూహించుకోవచ్చు.

ఎప్పుడైనా యిటువంటి ప్రకృతి వైపరీత్యాల్లో యిండ్లు కోల్పోయినవారికి ప్రభుత్వం వెంటనే సహాయం చేస్తున్నది. ఇంటికి వందరూపాయలవరకు కలెక్టరే యిస్తున్నారు. ఇప్పుడు ఈ తుపాను బాధితులకుకూడా యిస్తున్నారు. కాని యిచ్చేది ఆ మామూలు వందరూపాయలే. కలెక్టరుకు అంతకంటే అధికారంలేదు. అంతకుపైన యివ్వాలంటే ప్రభుత్వం అనుమతించాలి. ఈసారి జరిగిన నష్టం వందరూపాయలతో పూడేదికాదు; అనం సంజీవరెడ్డి సూచించినట్లు కనీసం యింటికి రెండువందలైనా ఇవ్వాలి. రెండువందలైతే సరిపోతుందని కాదు; నష్టాన్ని మరికొంతైనా పూరిస్తుందని వుద్దేశ్యం. ఒక్కగది అర్ధరూపాయి అవుతుంది; ఒక్క తాటాకు ఖరీదు తక్కువగావస్తే పదిపైసలు. దీనిని బట్టి ఒక గుడిసె వేసుకోవాలన్నా ఎంతవుతుందో వూహించుకోవచ్చు. అయినంతా యివ్వడం ప్రభుత్వానికి సాధ్యంగాదు; అందువల్ల యివ్వగలిగినంతైనా యివ్వాలి. 2 తేది వరద ప్రాంతాల్లో పర్యటించబోతున్న ముఖ్యమంత్రి ఈ సహాయాన్ని చేయుగలరని ఆశిస్తున్నాము.

ఇక్కడ చెప్పదలచుకున్నది ఇదికాదు; అది నూరుకాని, ఇన్నూరుకాని, యిచ్చేది నష్టపడిన పేదవాడికి పూర్తిగా ముట్టేట్టు చూడటం ముఖ్యమని నొక్కిచెప్పడం మా వుద్దేశ్యం. వరదలు, క్షామాలు స్వార్థపరులకు వరప్రసాదాలు; ఆపత్సమయాలు వారికి మంచి అవకాశాలు. ప్రకృతి బీభత్సం చేసినపుడు, నిర్దయులు హహాకారించినపుడు ప్రభుత్వం వుదారంగా ముందుకు వచ్చి సహాయం చేస్తున్నది; కాని పెక్కు సందర్భాలలో ఆ ఔదార్యం దుర్వినియోగం కావింపబడుతున్నది. ఇల్లంటి ఒకదేవున్నంటే, వీలుకాక యింకొకదేవున్నదని సామెత. ఆ విధంగా వుంటుంది పరిస్థితి ఇటువంటి సమయాల్లో రోడ్లు, చెరువులు, పొర్లుకట్టలు వగైరా పనులకు సంబంధించి పెద్దదగా జరిగిపోతుంది మంజూరైన డబ్బులో పని మీదకంటే జేబీలోకి ఎక్కువ పోతుంది. 'ఇ జనీరు కంట్రాక్టర్ వియ్యంకులు' ఒకేకాదు, రాజకీయవాదులకుకూడా యిదొక పండగ! ఈసారి వరదలకు కేటాయించబడే ధనం కాకులను కొట్టి గ్రద్దలకు వేసినట్టుండకూడదు.

ఇండ్ల గ్రాంట్లకు సంబంధించి పేదవాడి నోరుకొట్టడం జరుగుతుంది. నష్టంకాని యిండ్లనుకూడా జాబితాలోచేర్చి, మంజూరైన డబ్బును దిగమింగడం ఒకమార్గమైతే; కరణం మునసబు మొదలు అందరూ వాటాలు పంచుకొని నిజంగా యిలు పోయినవాడికి యిచ్చేది సగంకూడా వుండదు. ఊహించి వెలిబుస్తున్న భయసందేహాలుకావివి గతానుభవంవల్ల గట్టిగా చెప్పవలసివస్తున్నది నష్టపడనివానిపేర చేర్చకుండా కలెక్టరుగారు పకడ్బందీగా చర్యలు తీసుకొంటున్నారు. పంపకంలో గుటకాయస్వాహాలు జరగకుండా అందరూ బాధ్యతవహించాలి. ప్రభుత్వం యిచ్చే ప్రతిపైసా పేదవాడికి చెందేట్టుచూడాలి ఎక్కడైనా ఎవరైనా అక్కుర్తిపడితే, తెలిసినవారు రిపోర్టుచేయగలిగితే, కలెక్టరుగారి దృష్టికి అటువంటివి తీసుకపోగలిగితే ఎంతో వుపకారంగా వుంటుంది. ఎవరెక్కెల్లోనైనా పాత దోపిడీ పద్ధతి పునరావృతం కాకూడదు!

జనవాణి

### సూళ్ళూరుపేటను కాపాడాలంటే....

సూళ్ళూరుపేట ప్రాంతాన్ని వరదబారినుండి శాశ్వతంగా కాపాడాలంటే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోవాలి–

కాళంగి నదికి వేలుగిరిపాళెంనుండి వాటంబేడుదాకా పొర్లుకట్ట, నిర్మించాలి.

నదిలోని అక్రమ సాగును అరికట్టి, నీరు ధారాళంగా ప్రవహించేట్లు చేయాలి

ట్రంకురోడ్డుమీద విశాలమైన వంతెనలు నిర్మించాలి

రైలుకట్టకు తూర్పువైపులా సిడివైన వంతెనలు నిర్మించాలి.

నాదెళ్ళవారిఅంద్రిక, వెంగలవాగు, కాదులూరు హరిజనవాడ, కొండుంబట్టు, గ్రద్దగుంటగ్రామాలు ఏటా వరదలవల్ల అపారనష్టానికి గురిఅవుతున్నాయిగనుక, వాటిని మెరకప్రాంతాలకు తరలించాలి.

దాహం వేసినప్పుడు బావితవ్వినట్లు కాకుండా, వరదల బెడదనుండి సూళ్లూరుపేటను శాశ్వతంగా రక్షించడానికి ప్రభుత్వం పూనుకోవడం కనీసధర్మం.

సూళ్ళూరుపేట–కటారి మునుస్వామి

(మాజీ ఎం. ఎల్. ఎ.)

★

### తిరుపతి కొండమీద తిరుగులేని దురాగతాలు!

తిరుపతికొండమీద, సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రతినిత్యం జరుగుతున్న దురాగతాలను గమనించని భక్తుడే ఉండడు కానీ ఎవరికి చెప్పుకోవాలి? వినేవారెవరు? న్యాయం కల్గించే వారెవరు?

8 తేది నేను నా కుటుంబంతో తిరుమలకు వెళ్ళి, స్వామివారి పూరాభిషేకానికి రు 450 ల టికెట్టు కొన్నాను. నాది మొదటినెంబరు గనుక, ఆలయప్రవేశానికి నాకు ప్రథమస్థానం రావల్సివుంది. ఆ టిక్కెట్టుమీద–ఇద్దరు వెండిగిన్నెలతో, వారివెంట మరి యిద్దరు వెళ్ళవచ్చునవుంది. కానీ ఆలయం ముంగిటనే మమ్మల్ని క్యూ ఇన్స్‌పెక్టరు అడ్డగించి నాకు, నా కుమార్తెకు మాత్రం ప్రవేశమిచ్చి, నా భార్యను వెలపలనే వుండమని శాసించాడు అప్పుడక్కడ ఏ అధికారీ లేనందువల్ల, చేసేదిలేక నేను, నా కుమార్తె మాత్రం లోనికి వెళ్ళాము. కొంతసేపటికి నాకు వెండిగిన్నె యిచ్చారు

ఈఊరేగింపులో మొదట స్త్రీలను పొమ్మన్నారు. అంటే రు 450 లు, రు 250 లు, రు 100 ల టికెట్టు కొన్న స్త్రీల తర్వాత పురుషులను పంపారు. ఇది దేవస్థానం వారి నిబంధనకు వ్యతిరేకం మాత్రమే కాదు, అక్రమం అన్యాయంకూడా!

సరే, ఊరేగింపు తొలి ప్రవేశద్వారం దగ్గరకురాగా, టికెట్టులేనివారు కోకొల్లలుగావచ్చి కలిశారు. ఆ క్యూ ఇన్స్‌పెక్టరు దొంగదారిలో దాదాపు 45 మందిని ఊరేగింపులోనికి పంపడం భక్తులందరూ కళ్ళారా చూడారు. అప్పటికీ నా భార్యను లోనికి పంపలేదు నేను క్యూ ఇన్స్‌పెక్టరు వద్దకువెళ్ళి అడుగగా, ఊరేగింపుతో పొమ్మని గర్జిస్తూ నన్నుతోశాడు. నా చేతిలోని వెండిగిన్నె క్రిందపడి పోయింది. భక్తులకు ఇంతకంటే అన్యాయం వేరే వుంటుందా?

దేవస్థానంవారి ఏ ఆర్జితసేవలోకాని, నిర్ణయించబడిన సంఖ్యగల భక్తులను ఒక్కసారిగా పంపడం సంప్రదాయం. పూర్ణాభిషేకంకూడా అట్లాగే జరగాలి. ఇద్దర్ని పంపి, ఇద్దర్ని వెలుపలవుంచడం ఎక్కడి పట్టం? ఈ దురాగతాలను విచారించేవారు భక్తులకు తగిన సౌకర్యాలు కల్గించేవారు లేరా?

నెల్లూరు —కె. నారాయణరావు.

(రిటైర్డ్ డిప్యూటీ కలెక్టరు)

★

### జాతీయ రహదారి– ఒక సూచన

సూళ్ళూరుపేట – కాళహస్తి జాతీయ రహదారి పెరిదపాడు, గాజులపాళెంల మీదుగా పోతుంది. ఇవి ఆరేడువందల జనాభాకల్గిన కుగ్రామాలు. ఇదేరోడ్డును సూళ్ళూరుపేటకు వాల్లుమెళ్ళ మార్గంలో వున్న ఇంకాపూరువద్ద దీర్చి, బద్వేలు యిందుకూరుపేటనుండి గాని వద్ద కలిసేటట్లు చేస్తే చాలా సౌకర్యంగా వుంటుంది. అందువల్ల ఆ రెండూర్ళేరు, మంగళంపాడు, మంగనెల్లూరు, దామనెల్లూరు వగైరా గ్రామాలకుకూడా ప్రయాణసౌకర్యం కల్గుతుంది. అందుకు దాదాపు 9 మైళ్ళ రోడ్డును పొడిగించాల్సివుంటుంది. ప్రజల సౌకర్యం, ప్రయాణీకుల రద్దీ దృష్టిలోవుంచుకుంటే ఇదేమంత ఎక్కువ అన్పించదు

—ఒక ప్రయాణీకుడు.

★

### తాత్కాలికోద్యోగులు–కృతజ్ఞతలు

నెల్లూరు జిల్లాలోని తాత్కాలిక ప్రభుత్వోద్యోగుల సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధం చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అందువల్ల జిల్లాలోని దాదాపు 400 మంది తాత్కాలికోద్యోగులకు ఎనలేని మేలు కల్గింది. ఈ చర్య తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కలెక్టరు శ్రీ సి. అర్జునరావుగార్లకు తాత్కాలికోద్యోగుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నెల్లూరు — వై. దుర్గాప్రసాద్

కన్వీనర్,

నె జి తాత్కాలికోద్యోగుల సమం

★

### కరతుమ్మ సరసం!

ముత్తుకూరురోడ్డుకు ఇరువైపులా దినదిన ప్రవర్ధమానమవుతున్న కరతుమ్మ చెట్లు బస్సు ప్రయాణీకులతో తరచుగా సరసాలాడ్డం ఒకానొక దివ్యసుందర దృశ్యం. ఆధునాతన యువతి పెరుగునే మూరెడు గోళ్ళవుదిరి వుండే ఆముళ్ళు ప్రయాణీకులను సాంబాంతకంగా రక్కలి గింతలు పెడుతుంటాయి. ఒక్కసారి ఫుట్‌బోర్డుమీద మోపి, బస్సుకు వ్రేలాడే ప్రయాణీకులు ఈ ముళ్ళబారినుండి తప్పించుకోడానికి కొత్తరకం సర్కస్‌ఫీట్లు నేర్చుకోవల్సినట్లుంది. బస్సు దిగేలోగా గడ్డం దిగనడమేకాదు, శరీరం రక్తసిక్తమైనా ఆశ్చర్యంలేదు.

బస్సు కిటికీల్లోంచికూడా ఆ కరతుమ్మ ప్రేయసిమణులు ప్రయాణీకులను కౌగలించుకొంటుంటాయి. ఇటీవల వర్షాలకు అవి రాకెట్ స్పీడుతో పెరిగిపోతున్నాయి

బద్వేనుంచి మినగల్లుకు వెళ్ళే దారిలో రోడ్డుకు అటూ యిటూ కరతుమ్మవనం దాపులతీసి వుంటుంది. ముళ్ళకాలగబడుంటుందేమో ఆ ప్రయాణం–అంతసేపూ ప్రయాణీకుల ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవల్సిందే! ఈ ముళ్ళచెట్ల ప్రమాదాల నుంచి ప్రయాణీకులను కాపాడకూడదా ప్రభూ!

నెల్లూరు —నెలో ప్ర

★

### సైదాపురం వంతెన

సైదాపురంవద్దవున్న ఏటికి వంతెనలేదు వర్షాలకు రాకపోకలు బంద్ అవుతున్నాయి. రాపూరు, ఆత్మకూరు తాలూకాల్లో పెద్ద మైకాగనులున్నాయి; రాకపోకలెక్కువగానే వుంటాయి పైగా ఈ ప్రాంతంనుంచి నిమ్మ, మిరపకాయలు ఎగుమతి విస్తారంగా జరుగుతుంటుంది. వంతెన లేకపోవడం అన్నిటికీ అడ్డంకే!

నెల్లూరు —వి. ఆర్. వేపకొమ్మ

### నెల్లూరు మునిసిపాలిటి

## పావురాములు అద్దెకు యేలం

నెల్లూరు మునిసిపాలిటీవారిచే స్వతంత్ర పార్కు దగ్గర జి. యన్ టి. రోడ్డు ప్రక్కన క్రొత్తగా నిర్మించబడిన పావురాములు తే 15—11—1976 ది ఉదయం 9—00 గంటలకు సదరు పావురామువద్ద తే 1—12—76 ది నుండి 5 సంవత్సరముల కాలము అద్దెకు ఇచ్చుటకు కమీషనరుగారిచేగాని, లేక, వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు ప్రథమ ధరావత్తు క్రింద రూ 500 లు కట్టి రూ 5000 లకు తక్కువలేకుండ సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలు చేయవలెను. మిగతషరతులు ఆఫీసు పనివేళలలో చూచి తెలుసుకొనవచ్చును.

**పి. నాగేశ్వరరావు**

కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

## ఉత్తరక్రియలు

అయ్యో! స్వస్తి శ్రీ నళనామసంవత్సరము తే 24—10—76 ది ఆదివారం ఉదయం 9 గంటలకు మా తండ్రిగారు

**దేవరపల్లి గురువారెడ్డిగారు స్వర్గస్తులైనారు.**

పెద్దకర్మ తే 3—11—76 ది బుధవారం ఉదయం 9 గంటలకు నెల్లూరు– రామమూర్తినగరులో మాస్వగృహమున జరుగుటకు నిశ్చయించినది

నెల్లూరు 27-10-76 ఇట్లు— డి. వి. నారాయణరెడ్డి

# ప్రసంగాలవల్ల పనులుకావు!

"పేదలకోసం ఈ రాజ్యం – అని ప్రధానమంత్రి చెప్పినప్పటినుంచీ, విస్తారంగా నిరుపేదలుండే గ్రామీణ జీవనానికి శోభను చేకూర్చేసాధనమనుగూర్చి ఆమె ఆలోచించక తప్పదని గోచరించింది. మా ఊహాగానంలో దోషంలేదని తేలినది. ప్రస్తుత ఖాదీగ్రామపరిశ్రమలపోర్డులద్వారా అసిసేకృషి బాగానే వున్నదిగాని అది చాలదని ప్రధాని గ్రహించినది. అందుమీదట కొన్ని సూచనలు ఆమె ముఖతః వెల్లడియైనవి. 1) పల్లెటూళ్ళలో బాగా పారిశ్రామిక వ్యాప్తిగాంది, ఆర్థికంగా ప్రజలను స్వతంత్రులుగా చేయవలెను. ఇది

## చుండి జగన్నాథం

నేటి అవసరం. 2) ప్రభుత్వం కుటీర, గ్రామిణ, భారీ పరిశ్రమలకు సమానమైన ప్రాముఖ్యాన్నిస్తున్నది. 3) విదేశీపెత్తనం చిరకాలంపాగి, మన దేశిపరిశ్రమలను, కుటీరపరిశ్రమలను నాశనం చేసినది. 4) అనేకరకాలపరిశ్రమలను పల్లెపట్టులలో స్థాపనజేసి, అనాదిగా వస్తున్న పరిశ్రమలను పెంపుజేసి, ఆర్థిక ప్రగతిని గ్రామిణ ప్రాంతాలలో 5) పార్టీ కార్యకర్తలు పల్లెలలోకివెళ్ళి, వుండి, గ్రామీణులకు ఆహ్యదయమార్గాలపై ప్రబోధం చేయవలెను. 6) ప్రతిపాదకి ప్రభుత్వంపైవుక మూడడం సరియైన దృక్పథంకాదు ప్రభుత్వవర్యులకు హద్దు న్నది. కాని కాంగ్రెసు కార్యకర్తలందరు పూనుకుని కార్యక్రమాలను అమలు జరపడంలో భాగస్వామ్యులైతే, మనకార్యసాధన వేగంగా, సమర్థవంతంగా జరుగుతుంది. 7) ఇకరదేశాలనేకం కుటుంబనియ క్రమణను జయప్రదంగా కొన సాగిస్తున్నవి. మనదేశం పేదదేశంగనుక ఇక్కడ ఆకార్యక్రమం ఇంకా ఎక్కువగా కొనసాగవలెను. 9) కాంగ్రెసువాదులు అప్పుడప్పుడు చర్చించుకుంటే బాగా వుంటుంది; ఆకూటములందు ప్రసంగాలు అధికంచేయరాదు స్థానిక సమస్యలను ఎదుర్కొని, సంక్షేమాత్మక కృషి జేసే మార్గాలను అన్వేషించవలెను. అందరు కలిసి పరిష్కారాలకోరితే, అవి రాకతప్పవు. 9) అప్పుడు తమలోతాము కలహించుకొని గ్రూపిజం వృద్ధి జేయడానికి సమయం వుండదు 10) అభివృద్ధి అధికమవుతున్నది, కాని, అందులో స్థానిక ప్రజలనెక్కువగా పాల్గొనే టట్లుచేయవలెను 11) హరిజనులకు, గిరిజనులకు, బలహీనవర్గాలకు దొరికేసాయం ఇంకా ఎక్కువకావలెను 12) ఈవిధంగా మనదేశం వృద్ధిచెందితే ఇతరదేశాలకు సైతం శుభప్రదంగా వుంటుంది. 13) ప్రజాస్వామికమార్గమే మనమార్గము 14) అతి నిరుపేదలైనవారికి సాయందొరికే ప్రజాస్వామికం, ప్రజల ఆశయాలు సిద్ధించే ప్రజాస్వామికం కావలెను అదీ మన పద్ధతి కొందరంటున్నారు–దేశంలోప్రజాస్వామికం అంతమైపోతున్నదని! కాని, ప్రజాస్వామికాన్ని రక్షించడమే, పెంపు జేయడమే మన లక్ష్యం, మార్గం.

ఉత్తరప్రదేశ్ లో తన నియోజక వర్గంలో ఒక మారిజనకాలనీ ప్రారంభిస్తూ, కాంగ్రెసు కార్యకర్తలసభలో ప్రసంగిస్తూ, దేశీయ గ్రామిణఆర్థిక కాంగ్రెసువర్కర్ల సమావేశంలో ముచ్చటిస్తూ పై నుడువులను ప్రధానమంత్రి వెల్లడిజేసినది.

పైన్నిప్రస్తావించిన హితవును కాంగ్రెసు వారేగాక అన్ని పక్షాలవారు, నిర్మాణ సంఘాలవారు, స్వచ్ఛంద సేవా సంస్థల వారు గైకొని రంగంలోకి దూకితే, అభ్యుదయానికి అడ్డమేమున్నది?

కవితాత్ములైన ఒకవిమర్శకుడుపయోగపడు పలుకులను విని అన్నాడుగదా: 'అంతా కాంగ్రెసువారేగాని, కార్యకర్తలేరీ? దావా మైనప్పుడు బావి తవ్వితే, నీరు పడ్డేదెన్నటికీ, నోరు తడిసేదెన్నటికి?

— కొరవ 8 వ పేజీలో

## ఆంధ్రవాఙ్మయ ప్రాంగణంలో నెల్లూరుకీర్తిధ్వజాన్ని అంబరచుంబితంగా ప్రతిష్ఠించిన ఆదికళాప్రపూర్ణుడు

# వేదం వేంకటరాయశాస్త్రి

ఆధునికాంధ్ర వాఙ్మయ ప్రాంగణంలో నెల్లూరు కీర్తిధ్వజాన్ని అసదృశంగా, అంబరచుంబితంగా ప్రతిష్ఠించిన మహనీయులలో ప్రప్రథములు వేదం వేంకటరాయశాస్త్రిగారు. ఆయన ఆదికళాప్రపూర్ణులు, మహామహోపాధ్యాయులు, వ్యాఖ్యాతపరశ్రేష్ఠులు, అంధ్రకవితిలకులు, సర్వతంత్ర స్వతంత్రులు. 19 శతాబ్దపు అంధ్రపండితులలో ఆయన అగ్రగణ్యులు. ఆంగ్ల సార్వత్రిక లోకానికి డాక్టర్ జాన్సన్ ఎంతటివారో తెనుగుభాషానికి వేదంవారు అంతటివారు.

వేంకటరాయశాస్త్రిగారు పుట్టుకతో అరసవారైనా, అభిమానంచే తెనుగువారినిమిందిన తెనుగువారు. 'అంధ్రమునం బొందిన యభిమానగాన వదుమంతరపు వైష్ణవునకు నామములు మెడరీతిగా నాయంధ్రాభిమానము మీకన్నను హెచ్చు'- అని ఆయనే చెప్పుకొన్నారు ఒక పద్యంలో.

శాస్త్రిగారు మద్రాసులోని ముక్కాల పేట – పీరపిళ్ళపిలో 1853 డిసెంబరు 21తేదిన జన్మించారు. తండ్రి వేంకటరమణ శాస్త్రులు; తల్లి లక్ష్మమ్మ శాస్త్రిగారికి నల్లురు తమ్ములు, నల్గురు చెల్లెళ్ళు. పెద్దతమ్ముడు వెంకటసుబ్బయ్య పాతికేళ్ళ వయస్సులోనే మరణించారు. రెండవ తమ్ముడు వేంకటాచల మయ్యరు నెల్లూరులో న్యాయవాదిగా, పండితుడుగా ప్రసిద్ధులయ్యారు. కడపటి తమ్ముడు సూర్యనారాయణశాస్త్రి వి ఆర్. హైస్కూల్లో ముప్పయ్యేళ్ళు ఉపాధ్యాయుడుగా పనిచేసిన సంస్కృతపండితుడు.

వేదంవారు ద్రావిడ బ్రాహ్మణులలో కందరమాణిక్య బృహచ్చరణ శాఖీయులు. శాస్త్రిగారి తండ్రి మద్రాసు – ముక్కాల పేటలోని ఒక సంస్కృతాంధ్ర ద్రావిడ పాఠశాలలో ప్రధాన పండితులుగా కొంత కాలం వుండి, తర్వాత గోదావరి జిల్లాలో కాకినాడ, నరసాపురం, పోడూరు పాఠశాలల్లోను, విశాఖపట్టణం నార్మల్ స్కూల్లోను ఉపాధ్యాయుడుగా పనిచేశారు. కడపట రాజమండ్రి ప్రాచ్యవిద్యాశాలలో కాశీలో ప్రధాన సంస్కృత పండితుడుగా వుండి, 1887 లో రిటైరై నెల్లూరులో స్థిరవడ్డారు.



వేంకటరాయశాస్త్రిగారి బాల్యం చాలా వరకు తండ్రిగారితోనే గడచింది. ఆయన విద్యాభ్యాసం ఎప్పుడెక్కడ మొదలైంది తెలియకుకాని, స్కూళ్ళచదువు పోడూరు నార్మల్ స్కూలులో ప్రారంభమయింది. తర్వాత విశాఖ - నార్మల్ స్కూల్లో చేరి, 1869 లో మెట్రిక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అక్కడ చదువు కొంటుండగా ఆయనకు నెలకు రు 9 ల స్టైపెండ్ వస్తుండేది. మెట్రిక్ తర్వాత నెలకు రు 11 ల స్టైపెండ్‌తో మద్రాసు నార్మల్ స్కూల్లో చేరారు. అక్కడ పీరికి బహుజనపల్లి సీతారామాచార్యులు, చదలువాడ సీతారామశాస్త్రి ఉపాధ్యాయులు.

చదువు పూర్తిఅయినతర్వాత శాస్త్రిగారు విశాఖపట్టణంజిల్లా నరసీపట్టణం అసిస్టెంట్ కలెక్టరాఫీసులో గుమాస్తాగా చేరారు. కొన్నాళ్ళకా ఉద్యోగం చాలించుకుని, ప్రయివేటుగా ఎఫ్. ఎ. పరీక్షకు చదివి, 1875 లో పాసయ్యారు. తర్వాత శ్రీకాకుళం గవర్నమెంటు హైస్కూల్లో టీచరుగా చేరారు. పిమ్మట విశాఖపట్టణం నార్మల్ పోడవరంలో–కాలూకాస్కూలు హెడ్మాస్టరుగాకొంతకాలంపనిచేసి, తర్వాత విశాఖ–హిందూ హైస్కూల్లో టీచరయ్యారు. అక్కడ్నుండి రాజమండ్రి టౌనుస్కూలుకు హెడ్మాస్టరయ్యారు. ఆస్కూలుఅధికారితో శాస్త్రిగారికిసరిపడకపోవడమున, ఆ ఉద్యోగానికి రాజీనామాయిచ్చి మద్రాసుముక్కాలపేటలోని అంగ్లో వర్నాక్యులర్ మిడిల్ స్కూలుకు హెడ్మాస్టరుగావచ్చారు. ఈత్రిప్పటంతా పదకొండేళ్ళలో జరిగింది.

1886 లో శాస్త్రిగారు మద్రాసు క్రిస్టియన్ కాలేజిలో వ్యాఖ్యాన సంస్కృత పండితులుగా నియమితులై, 1911 దాకా ఆపదవిలో ఉన్నారు. అప్పట్లో కొంతకాలు ఆకాలేజిలో వర్నాక్యులర్ స్టడీస్ శాఖకు సూపరింటెండెంట్‌గాకూడా ఆయన పనిచేశారు. శాస్త్రిగారు ఏ పాఠశాలలో పనిచేసినా, తన ఉద్యోగధర్మాన్ని నిష్కళంకంగా, నిర్విఘ్నంగా, అనవద్యంగా నిర్వర్తించి, అఖండ గౌరవానికి పాత్రులయ్యారు.

శాస్త్రిగారికి చిన్నవయస్సులోనే పెళ్ళి అయింది. పెళ్ళి అయిన కొంత కాలానికే భార్య కానకమ్మ మరణించింది. తర్వాత శాస్త్రిగారు శేషమ్మను వివాహమాడారు. వారికొక కుమారుడు కల్గాడు అయిన ముప్పయ్యేళ్ళయినా నిండక మునుపే నెల్లూరులో దివంగతులయ్యారు.

–కొరవ 10 వ పేజీలో

కొందరు నెల్లూరి గొప్పవారు

మూలం

స్వర్గీయ

ఒంగోలు వెంకటరంగయ్య

★

అనుసరణ

గోపాలకృష్ణ

# విశ్వనాథ అస్తమయం

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ 18 శేది కన్నుమూశారు. ఆయన నిష్క్రమణతో నవ్యాంధ్ర సాహితీచరిత్రలో ఒక యుగం అంతరించింది.



విశ్వనాథ పాండితీశేముషి ఒక మహోర్ణవం. ఆయన బహుముఖ ప్రజ్ఞ అతిశయితమైనది. ఆయన భావాలను దృక్పథాన్ని అందరూ ఆమోదించలేరు; కాని ఆయన ప్రతిభావ్యుత్పత్తుల నెవరూ కాదనలేరు. సాహిత్యలోకంలోను, సామాజికావగాహనలోను ఆయనది నిస్సందేహంగా వెనుకచూపు. ఐనా ఆయన వైఖరిద్యాన్ని ఎవరూ తక్కువగా అంచనా వేయలేరు. అణగారిన ప్రజలకోసం ఆయన ఏనాడూ కలం పట్టలేదు. ఐనా ఆంధ్ర ప్రజలు ఆయనకు పోరతులెత్తారు.

సారస్వతీయుడుగా ఆయన అందుకొనని గౌరవాలు లేవు. పద్మవిభూషణుడయ్యాడు; జ్ఞానపీఠ బహుమానం స్వీకరించాడు; ప్రభుత్వాస్థానకవి కాగలిగాడు; గజారోహణంతో సత్కరింపబడ్డాడు; బంగారు పూలతో పూజింపబడ్డాడు.

అన్ని గౌరవాలతోపాటు, అంతటి విమర్శకూ గురియయినవాడువిశ్వనాథ. సాహిత్యవివాదాలకు ఆయన పుట్టినిల్లు.

విశ్వనాథ అంతటి కవులు లేకపోలేదు;పండితులు లేకపోలేదు; విమర్శకులు లేకపోలేదు; నవలాకారులు లేకపోలేదు. కాని అన్ని సాహిత్య ప్రక్రియలలా ఆయన లో సంగమించినట్టు మరొకరిలో కానరావు.

ఆ మహోమసిమికిపే
మా నివాళులు.

# దివిని శ్రీనాథు గుండియల్ దిగ్గురనగ

'ఎవరూ అస్తమిస్తే?'
'విశ్వనాథ'
'నేను నమ్మను'
'రేడియో వినలేదూ
పత్రిక చదువలేదూ'
'అక్కరలేదుకాని
ఒకటడుగు తానుచెప్ప
కవి చిరంజీవియా, కాదా?'
'కాదన్నదెవరు'
'మరి, కవిసమ్రాట్టు?!'

★ ★ ★

'కవిని' కమ్మిచేసిన
మేఘావృతమైన
ఆకసాన్నిచూస్తూ
'దుర్దిన' మనుకున్నాను.
కాని
కవీశ్వరుడ్ని బ్రింగివేసిన
కాలమేఘావృతమైన
సాహిత్యాకాశాన్నిచూస్తూ
అనుకుంటున్నాను
ఇంతటి దుర్దినమాఅని!

★ ★ ★

తన్నుబ్రింగినమబ్బు కడుపునుండి
తుళుకుని కడుపునుండి కచునిలా
వెలుగులు జిమ్ముకుంటూ
వెలికరికివస్తాడు
రవి

తన్నుబ్రింగిన కాలమేఘం కడుపును
చీల్చుకొని చిరంజీవియై
కీర్తికాయుడై వెల్గొందుతాడు
కవి.

★ ★ ★

శ్రీనాథుని వెనుక
ఎన్ని శతాబ్దులకు
విశ్వనాథద్వారా
ఆంధ్రసాహితీజగత్తు

## 'రసిక్'

సనాథయైనది?
ఆమెనుదుట కుంకుమ
దిద్దగలదీరుడు
మళ్ళీ
ఇంకెన్ని శతాబ్దులకు?

★ ★ ★

నాడు
శ్రీనాథుడు
అరిగె నమరపురికి
దివిని కవిసమ్రాగుండియల్ దిగ్గురనగ,
నేడు
విశ్వనాథుడు
అరుగుచున్నాడిదె
దివిని శ్రీనాథగుండియల్ దిగ్గురనగ.

★ ★ ★

జీవించినవుడూ
జీవముడిగినపుడూ
వేదంధ్వనిలువ
వేయిసరళాలు
విశ్వనాథవంటి కవిదిగ్గజం
విలువ
కట్టేందుకు దిగిరావాలి
నలువ

★ ★ ★

మాడ్చివేసే మార్తాండుడూ
తపింపజేసే తపనుడూ
మాత్రమేకాదు 'కవి'.
చైతన్యభిక్ష పెట్టేవాడున్నూ
జీవశక్తి ప్రసాదించేవాడున్నూ.

★ ★ ★

విశ్వనాథగురించి
కానైన వివరించి
వ్రాయగలదె వరించి?
వ్రాయలేదు
కారణం
ఆయన బ్రాహ్మీమయమూర్తి
బ్రహ్మ బ్రాహ్మిని పొగడితే
అర్ధాంగిని పొగడినట్లు
ఆత్మస్తుతికి దిగజారినట్లు

★ ★ ★

—కొరవ 10 పేజీలో

పూసా ఎర్లీ డ్వార్ఫ్, పూసా రూబీ
రకాలకంటే మేలైన టొమేటో రకం

# లా-బొనిటా

ప్లాంట్ ఇంట్రొడక్షన్ విభాగం వారు ప్రపంచంలోని వివిధ దేశములనుండి మేలైన టొమేటో రకములను సేకరిస్తున్నారు. వాటిలో లా-బొనిటా అనే టొమేటో రకం ఒకటి. ఇది అమెరికా నుండి సేకరించబడింది. దీనిని 1972

**ఐ. సి. ఏ. ఆర్.**

నుండి 1976 వరకూ ఢిల్లీ వాతావరణ పరిస్థితులలో పండించి, పరీక్షించడం జరిగింది. 'పూసాయూబీ', 'పూసా ఎర్లీ డ్వార్ఫ్' టొమేటో రకాలకంటె ఇది మేలైనదని నిరూపించబడింది.

లా-బొనిటా పొట్టిగా, ఆకులు గుబురుగావుండి, బాగా పళ్ళనిస్తుంది. కాయలు, పళ్ళు ఎండదెబ్బకు గురికాకుండా గుబురైన ఆకులు రక్షణ కలుగజేస్తాయి. వీటి పళ్ళు అంత పెద్దవిగాను, చిన్నవిగాను కాకుండా మధ్యరకపు పరిమాణంలో వుంటాయి. రేగిపండు ఆకారంలో వుంటే లా-బొనిటా టొమేటోపళ్ళు ఒక్కొక్కటి 60 నుండి 65 గ్రాముల బరువు వుంటుంది పద్ధతికాయలు అధికపరిమాణంతోకూడిన తెలుపురంగులోను, కాగా పండినప్పుడు ఎరుపురంగులోను వుంటాయి. వీటిలో గింజలు ఎక్కువగా వుండవు.

### ఆకర్షణీయమైన పళ్ళు

ఒక్కొక్క పండులో సగటున 90 గింజలు వుంటాయి. ఒక కిలోగ్రాము పళ్ళనుండి 5 గ్రాముల గింజలు లభిస్తాయి. ఈ టొమేటోపళ్ళు మెరిసేఎరుపురంగులో వుండి ఎంతో ఆకర్షణీయంగా వుంటాయి. లా-బొనిటా టొమేటోపళ్ళపై చర్మం దళంగావుండి, లోపల గుజ్జు ఎక్కువగా

—కొరవ 10 వ పేజీలో

# మొలకెత్తిన విత్తనాలు నాటితే మంచి పంట వస్తుందట!

తిరుపతి
వ్యవసాయ
కళాశాల
పరిశీలన
★
జి. హెచ్.
శంకరరెడ్డి

వరినారును ఊడ్చే పద్ధతికంటే మొలకెత్తిన వరివిత్తనములను నేరుగా నాటే పద్ధతివలన ఎక్కువ వంటసంవత్సరం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జరిపిన పరిశీలనలవలనతేలింది.

ఈ విధంగా నేరుగా విత్తనములునాటే పద్ధతి చిత్తూరుజిల్లాలో ఎంతో అనుకూలముగా వున్నట్లు కనుగొనబడింది. ఈ జిల్లాలో రైతుల కమతములు చిన్నవిగా వుండుటయేకాక, నీటిపారుదలకు నేలనాళ్లు మూలలా చదరంగా వుండి, ఎంతో అనుకూలంగావుండి, బాగాదమ్ముచేసి, నేలను తయారుచేయుటవలన నేలలోనికి నీరు ఇంకిపోకుండా చేయవచ్చును. ఈ నేలలో కలుపుమొక్కలసమస్య అధికంగావుండదు. చెరువులద్వారాను, నూతులద్వారాను అవసరమైనచోటికి నీరు లభించుతుంది. అంతేకాక, ఈరువు రోజులలో వరినారుల సమస్య వుండుటమేగాక ఊడ్చేవారికి ఎక్కువకూలి ఇవ్వవలసివుంటుంది.

అందుచేతనే పైసమస్యలను దృష్టిలో పెట్టుకుని ఏ పద్ధతిద్వారా చౌకగా, రైతుకు లాభదాయకంగా వరిపంటను పండించవచ్చునో ఈ వ్యవసాయ కళాశాలలో పరిశీలనలు జరిపారు. వీటిలో 1) మొలకెత్తిన వరివిత్తనములను చెదజల్లుట 2) మొలకెత్తిన విత్తనములను చేతితో వరుసలలోనాటుట. 3) 15 సెం మీ × 10 సెం మీ దూరంలో ఊడ్చుట. 4) దూరమును పాటించకుండా పాతపద్ధతిలో ఊడ్చుట

పైనాలుగు పద్ధతులలో మొలకెత్తిన వరివిత్తనములను చేతితో వరుసగా నాటే పద్ధతివలన తక్కిన పద్ధతులకంటే హెక్టారుకు 169 కి. గ్రా ధాన్యము, 206 కి గ్రా. గడ్డి అదనముగా వండాయి. ఈ పద్ధతివలన హెక్టారుకు 6,399 కి.గ్రా. ధాన్యము, 8,287 కి.గ్రా. గడ్డి లభించింది. చేతితో చెదజల్లే పద్ధతిలో హెక్టారుకు 5,906కి గ్రా. ధాన్యము మాత్రమే వండాయి. 15 సెం.మీ. × 10 సెం. మీ. దూరంలో ఊడ్చినప్పుడు హెక్టారుకు 6,230 కి.గ్రా., పాతపద్ధతిలో ఊడ్చినప్పుడు 6,085 కి గ్రా. ధాన్యము వండాయి. అంతేకాక, వరినారును ఊడ్చేపద్ధతిలో (ప్రతి చ.మీ. కు 443 పిలకలు లెక్కకురాగా) కంటె వరుసలలో మొలకెత్తిన విత్తనములను నాటేపద్ధతిలో ప్రతి చదరపు మీటరుకు 481 వరిపిలకలు లెక్కకువచ్చాయి. వరుసగా మొలకెత్తినవిత్తనములను నాటినపుడు ప్రతి 1000 గింజలకు 23.44 గ్రా. తూగి, ఒక్క 15 శాతము పొల్లు గింజలు కనిపించాయి. వరినారును ఊడ్చేపద్ధతిలో ప్రతి 1000 గింజల బరువు 22.97 గ్రా. తూగి, 17 శాతము పొల్లుగింజలు కనిపించాయి. దీనిని బట్టి మొలకెత్తిన విత్తనములను వరుసలలో నాటేపద్ధతి మేలైనదని తేలుతుంది.

అంతేకాక, ఊడ్చేపద్ధతికంటె వరుసలలో నాటే పద్ధతిద్వారా హెక్టారుకు రూ. 197– అదనపు ఆదాయము లభించినట్లు తేలింది. చెదజల్లేపద్ధతిలో హెక్టారుకు 104 కి. గ్రా. విత్తనముల అవసరముకాగా, వరుసలలో నాటే పద్ధతికి, ఊడ్చే పద్ధతికి హెక్టారుకు 52 కి గ్రా విత్తనములు సరిపోతాయి.

ఊడ్చేపద్ధతిలో హెక్టారుకు 45 మంది స్త్రీలు కావాలి కాని, వరుసలలో మొలకెత్తిన విత్తనములు నాటేపద్ధతికి 30 మంది మాత్రమే చాలును. అయితే, ఊడ్చే పద్ధతిలో కంటె వరుసలలో నాటేపద్ధతికి 6 లేక 7 పర్యాయములు ఎక్కువగా నీరు పెట్టవలసి వుంటుంది.

బాగా దమ్ముచేసి, సిద్ధముచేసిననేలలో మొలకెత్తిన వరివిత్తనములను నాటుటకు ఆశ్చితంకోలు సాయంత్రమే వీటిని తొలగించాలి. ఆమగనాడు ఉదయము దిగుబడికోసుగా చెక్కిన కర్రతో ఒక అంగుళము లోతు వుండునట్లు, వరుసకు వరుసకు మధ్య 15 సెం. మీ. దూరము వుండునట్లు చార్లు వీర్చాలి. ఒక అంగుళములోతువుండే ఈ చార్లలో వరుసగా మొలకెత్తిన విత్తనములనువేసి, పైన చేతితో మట్టం చర్చాలి. ఈ విధముగా విత్తనములను కప్పినతరువాత నేలపై సన్నని నీటిపొర వుండునట్లు నీరుపెట్టాలి. మొలకెత్తిన విత్తనములను ఎలుకలు, నత్తలు, పక్షులు మొదలైనవి తినకుండా వాటిని నాటుటకు ముందే తగిన మందులతో శుద్ధిచేయాలి. చేను పూర్తిగా ముంచిపోకుండా తగినంత నీటిమట్టము వుండునట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఇది చాలాముఖ్యము.

—కొరవ 10 పేజీలో




# జిల్లాలో తుఫానునష్టం 2 కోట్లు!

మొన్నటి తుఫాను తాకిడినుంది కాస్త తేరుకొని, జిల్లాను ఆమూలాగంగా తేరి పా ర జా స్తే గు డె చెరువుతుంది; అ చె వూ రట్లు శెంచుకానిపొర్లిపారతుంది. ఆ రెండ రోజుల వ ర ద ఉధృతంగూర్చి అందుతున్న వార్తలను వింటుంటే ఆదవి కాపిరాజుగారి 'ఎరద గోదావరి' గేయం గుర్తుకొస్తూంది–

## అధికార అంచనాలు

"కొండల్లో ఉరికింది
కోనల్లు నిండింది
ఆకాశగంగతో
మాస్తాలు కలిపింది...
ఆడవి చెట్లస్నిని
ఆడలలో తుడిచింది
ఊళ్ళు దండలాగుద్ది
మెళ్ళోన దాల్చింది...
వడులలో గర్వాన
నడలలో సుడులలో
వరళ్ళు తొక్కుతూ
ప్రవహింది వచ్చింది..."

—అట్లా వుండింది 16, 17 తేదుల వరద పీరత్నా.

జిల్లా ఎంత కొట్టుకపోయింది?–అంటే ఇంతదాకా ఖచ్చితమైన లెక్కలు తేలలేదు–మనకేకాదు, ప్రభుత్వానికికూడా! మొత్తమ్మీద నష్టం నహాలానికి అంచేట్టుంది. తొలిఅంచనాలు ఇప్పటికే మించిపోయాయి. వెల్లువల్లో ఊరూనాడూ జలమయమైపోయి పదిహేనురోజులు కావస్తున్నా ఇంకాకొన్ని గ్రామాలనుంది వార్తలు అందలేదంటే, ఎన్ని చెరువులు దొ రు వు లు బావురు మన్నాయో పూర్తి సమాచారం ఇప్పటికి తెలియరాలేదంటే పరిస్థితి ఎంత గడ్డుగా వుందో ఊహించుకోండి!

సూళ్ళూరుపేటతాలూకాకు ఉబ్బాయింపుగా కోటిరూపాయలు నష్టం ఉంటుందని వేసుకున్న అంచనా ఇప్పటికే కోటి 30 లక్షలకు ఎగబ్రాకింది. అంతటితో ఆగక ఇంకా పెరగవచ్చునని అధికారుల అంచనా. 23 తేది మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి, కలెక్టరు శ్రీ సి. అర్జునరావు పత్రికల వాళ్ళను కలెక్టరాఫీసుకు పిల్చి, వరదవల్ల జిల్లాకు కల్గిన కష్టనష్టాలను వివరించారు. అదికూడా ఉరామరిక లెక్కే. జిల్లా మొత్తమ్మీద 142 పి. డబ్ల్యు. డి చెరువులు తెగిపోయాయని వారి సమాచారం. తాలూకావారీగా వారిచ్చిన లెక్కలిక:

—కొరవ 12 వ పేజీలో



చుట్టుముట్టిన నీళ్ళు – కూలిపోయిన ఇళ్ళు. మొన్నటి తుఫాను తాకిడికి గురైన ఒకవాడ

# వరదలొచ్చి కొట్టుకపోతుంటే బురద పూసుకోవడమెందుకు?

విపణివీధి తపోవనం
దాకిరేవు శాసనసభ
సానికొంప సాధుమఠం
మూత్రశాల యాత్రాస్థలి
ఎవరైతేం? ఎవరైతేం?
పోటీపడి కాటులాడ!

—కాళోజి

వరదబాధితుల సహాయక చర్యలను గూర్చి చర్చించడానికి 24 తేది కలెక్టరు ఏర్పాటు చేసిన సమావేశంలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రేరేపించగా నేదురుమల్లి జనార్దనరెడ్డి సంధించుకొని ఒకరిమీద ఒకరు బురద కొట్టుకోవడం చూచినవుడు కాళోజిగారి గేయపంక్తులు కొన్ని తిని వుదహరించక తప్పడంలేదు. పోటీపడి కొట్టాడుకోడానికి ఏ స్థలమైతేనేం, ఏ వేదికైతేనేం– దొరికితేదాలు!

అయినా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి– అది వరదసభకానిండి, కరువు సమావేశం కానిండి– వాకాడుమీద ధ్వజంఎత్తడం ఒక ప్రధానాశయమా అన్నట్టుంది. ప్రజాసేవ పరమార్థం, రాజకీయాల ప్రయోజనం యిదేనా అనిపిస్తుంది. గంభీరంగా, హుందాగా వుండవలసిన, వుండగలడనుకున్న శ్రీనివాసులురెడ్డి యింతగా దిగజారిపోయాడా అనిపిస్తుంది జనార్దనరెడ్డి ఈ బురదలో కాలుపెట్టనలసినవాడుకాడు. ఆత్మరక్షణకు విధిలేదన్నా, ఈ ప్రతిరాజకీయాలకు, స్వల్పవివాదాలకు సలాంపెట్టి, తన వ్యక్తిత్వాన్ని కాలాన్ని వున్నతరంగంలో వినియోగ పెట్టడం గౌరవము, సార్థకము అని సలహా చెప్పవలసివస్తున్నది.

24 తేది సమావేశం జి. వ. హాల్లో జరిగింది. మంత్రి వెంకటరెడ్డి, ఎం పి లు– ఎం. ఎల్. ఎ. లు – ఎం. ఎల్. సి. లు, సమితి మాజీరాజులు వగైరాలంతా హాజరయ్యారు. కలెక్టరుగారు యింతవరకు జరిగిన సహాయక కృషిని వివరించారు; 10 లక్షల రూపాయలు తాసిల్దార్లకు అప్పు చెప్పామన్నారు. తర్వాత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. తాను ముఖ్యమంత్రిని కలుసుకున్నానని, చెరువులు రోడ్లు వగైరాల మరమ్మత్తుకు ఎన్ని కోట్లయినా యివ్వడానికి సిద్ధంగా వున్నాడని, అయావద్దులక్రింద లేకపోయినా వేరే పద్దులక్రిందవున్న మొత్తాలనుతీసి ఖర్చు పెట్టమని చెప్పాడని అంటూ, వెంటనే పనులు మొదలుపెట్టవలసిందిగా శ్రీ శ్రీనివాసులురెడ్డి అధికార్లను కోరాడట. శ్రీనివాసులురెడ్డిగారి మాటలు ప్రభుత్వాదేశంగా ధ్వనించాయన్నారు శ్రోతలు. అంతవరకు బాగనేవుంది. తర్వాత అన్యావదేశంగా జనార్దనరెడ్డిమీదపడ్డాడట శ్రీనివాసులురెడ్డి.

## వరదబాధితుల సహాయక సభలో కోట–వాకాడు వాగ్యుద్ధాలు

మొన్న జలప్రళయంలో స్వర్ణముఖిలో తూపిలి చెరువు తూములను పడగొట్టారని, తమపొలాలు రక్షించుకోవాలనే స్వార్థ ప్రయోజనంతో ఈపని కొడికిట్టారని, దీనివల్ల అనేక గ్రామాలవారు భయకంపితులై ప్రాణాలపిడిబ్బో పెట్టుకొనిగడప వలసివచ్చిందని; లోగడ ఒక గ్రామంలో అల్లాటిపనే చేసినందుకు 3 నెలల శిక్ష విధించబడిందని, పేదవాడుచేస్తే శిక్షించడం, పెద్దలుచేస్తే వూరుకోవడం తగదని, స్వర్ణముఖి తూములు పడగొట్టినవారిపై చర్య తీసుకోవాలని శ్రీనివాసులురెడ్డి కోరాడట.

తర్వాత ఆనం సంజీవరెడ్డి లేచాడు. ప్రభుత్వపరంగా శ్రీనివాసులురెడ్డి చెప్పాడు కాబట్టి ఆ విధంగానే చేయండి అన్నాడట సంజీవరెడ్డి– వులుకు గిలుకు లేకుండా, చల్లగా! నేను చెప్పింది ప్రభుత్వపరంగాకాదు. మీరు వ్యక్తంగా చిత్రిస్తున్నారు అని శ్రీనివాసులురెడ్డి లేచాడట. సంజీవరెడ్డి కూర్చున్నాడు.

అవకాశంకోసం అనహనంగా ఆరాటపడుతుండినాడేమో, జనార్దనరెడ్డి గయ్యమని లేచాడట. నేను, యువజన సంఘ సభ్యులం స్వర్ణముఖిలోని గోడను పడగొట్టాం; తూపిలిచెరువు తూములు పడగొట్టలేదు. అది మా పొలాలు కాపాడుకో

—కొరవ 8 వ పేజీలో

# ఇక ఆంధ్రబ్యాంకు సంఖ్యలో సేవలో ముందడుగు వేస్తుందట!

ఆంధ్ర బ్యాంకు కొ వూ రు బ్రాంచి ప్రథమ వార్షికోత్సవం 15 తేది జరిగింది. సభలో బ్యాంకి రీజినల్ మేనేజరు శ్రీ ఎం. ఎస్. కె. చైనులు మాట్లాడుతూ యితర జిల్లాలతో పోల్చితే నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు బ్రాంచీల సంఖ్యలోకాని, సేవలోకాని ఆంధ్రబ్యాంకు వెనుకపడి వున్నదని వ్యాఖ్యానిస్తూ; కాలానుపెంది, సేవను విస్తృతం చేయడంకోసం నెల్లూరు-

## జిల్లావార్తలు

దిత్తూరు – ప్రకాశం జిల్లాలకు నెల్లూరు కేంద్రంగా కోట్ల రూపాయలు చేయబడిందని చెల్లడించారు. తమ బ్యాంకికూడా వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని అన్ని రంగాలలో ముందడుగు వేయబోతున్నామని శ్రీ చైనులు ప్రకటించారు.

సభకు సమితి మాజీపతి శ్రీ కాటంరెడ్డి అధ్యక్షత్వం వహించారు. జాతీయబ్యాంకులవలెనే ఆంధ్రబ్యాంకుకూడా బలహీనవర్గాలకు ఋణసౌకర్యం కల్గి దవడంచేసిందిగా వెంకట రామరెడ్డి ఆంధ్ర బ్యాంకుకు విజ్ఞప్తిచేశారు. కోవూరు బ్రాంచి మేనేజరు శ్రీ కె కృష్ణమూర్తి అభినాతులను స్వాగతిస్తూ గత సంవత్సరం తమ బ్యాంకిలో 10 లక్షలు డిపాజిట్లురాగా, 4 లక్షల అప్పులిచ్చామని చెప్పారు. ఉత్తర స్వాగతవందనాలతోనేగాక కర్మని శేసిటివిందులోకూడా అభినాతులను సత్కరించారు.

• • •

రీజినల్ మేనేజరు శ్రీ చైనులు చెప్పింది నిజమే. పేరు ఆంధ్ర అనేకాని, ఆంధ్ర ప్రాంతమైన నెల్లూరులోనే ఆంధ్రబ్యాంకు అన్నివిధాల వెనుకబడివుంది. జిల్లాలో ఆంధ్రబ్యాంకి బ్రాంచీలు కొమ్మిది మాత్రమే వున్నాయి. అదే స్టేట్ బ్యాంకికి 18, సిండికేట్ బ్యాంకికి 18 బ్రాంచీలు వున్నాయి. సంఖ్యలోనేకాదు, గుణంలో కూడా – అంటే, సేవలోకూడా – ఆంధ్ర బ్యాంకి చీవి దరిదాపుకూడాలేదు. ఆ బ్యాంకుల పేరు ప్రమోగిపోతున్నదేకాని, ఆంధ్ర బ్యాంకిని ఆనుకునేవాడులేడు. న్యాయమైతే, ఆంధ్రదేశంలో ఆంధ్ర బ్యాంకిదే పైచేయిగా వుండాలి; అదే లీడ్ బ్యాంకిగా వుండాలి. మరి ఆ స్థితికి, ఆ స్థానానికి ఆంధ్రబ్యాంకు ఎందుకు రాలేకపోయిందో ఆశ్చర్యమే. ఇప్పటికైనా వారిలో ఆ సంకల్పము, వుత్సాహము కలగడం సంతోషించదగిన విషయం. శ్రీ చైనులు ఆధ్వర్యంలో నెల్లూరు ప్రాంతంలో ఆంధ్రబ్యాంకి ఆధిక్యత సంపాదించుకొ

గలవగలిగితే –కొరవ 11వ పేజీలో

FOR
Terene Shirtings and Saries
Please Visit your friend
BOMBAY DYEING
TRUNK ROAD — NELLORE.
Phone: 1039.

# నెల్లూరు ముచ్చట్లు
### విమర్శకుడు

## గవర్నరు
గవర్నరు శ్రీ భండారె 10 తేదీ సూళ్ళూరుపేట వరదప్రాంతాలను సందర్శిస్తారట. వివరాలింకా తెలియలేదు.

## ముఖ్యమంత్రి
ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు 2 తేదీ సూళ్ళూరుపేట వస్తున్నారు. 1 తేదీ రాత్రికి మద్రాసుకు చేరి; 2 తేదీ వుదయం కారులో సూళ్ళూరుపేటకు వచ్చి వరద నష్టాన్ని చూచి-విని తిరుగా మధ్యాహ్నం మీదట కాళహస్తికి పోతారట.

యంగ్‌మెన్స్ క్రియేషన్ క్లబ్బు-యూత్ కాంగ్రెసులు సూళ్ళూరుపేటలో ఏర్పాటు చేస్తున్న భారీ కుటుంబ నియంత్రణ శిబిరానికి అప్పుడే ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

మన మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 31 తేదీ వుదయం నెల్లూరు చేరుతున్నారు; 1 తేదీ సాయంత్రం మద్రాసుకు పోయి, 2 తేదీ వుదయం ముఖ్యమంత్రితో బాటు సూళ్ళూరుపేటవస్తారు; మధ్యాహ్నంనుండి ముఖ్యమంత్రితో కాళహస్తి వెళ్ళి, రాత్రికి నెల్లూరు చేరుతారు. 3 నుండి 6తేదీ వరకు నెల్లూరులో వుంటారు.

## స్పీకరు
శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారికి స్పీకరు అయినతర్వాత ఓపిక ఎక్కువైనట్లుంది. బాగా తిరుగుతున్నారు. 26 తేదీ హైదరాబాదునుండి వచ్చి మేగోరె, గునుపాటిని వెంటపెట్టుకొని సర్వా-వరదలకు తన నియోజకవర్గం ఎట్లావుందో చూచి, పదిమందిని పలకరించి 28తేదీ హైదరాబాదు వెళ్లారు. మళ్ళీ 1 తేదీ వచ్చి 2 తేదీ ముఖ్యమంత్రితోబాటు సూళ్ళూరుపేట సందర్శిస్తారట.

## మంత్రి ధర్మారెడ్డి
హౌసింగ్, అగ్రో ఇండస్ట్రీస్‌శాఖ కొత్తమంత్రి శ్రీ పి ధర్మారెడ్డి 24 తేదీరాత్రి నెల్లూరువచ్చి, 25 తేదీ ఉదయం హౌసింగ్ బోర్డువారి గృహనిర్మాణ పథకాలను [illegible], మధ్యాహ్నం వెళ్ళారు. రావడమూ పోవడమూ హడావుడిగానే వుండినాయి.

ఎక్కడున్నావె గొంగళీ అంటే, వేసినచోటనే-అన్నట్లున్న జర్నలిస్టులకాలనీని ధర్మారెడ్డిగారు చూచారు. ఇళ్ళు పూర్తి అయి సంవత్సరం దాటినా ఇంతవాకా నీటి సౌకర్యం, డ్రెయినేజి, రోడ్డు వగైరాలు ఏర్పడలేదట; డ్రెయినేజిపని కొన్నాళ్ళ క్రితం ప్రారంభించి అర్ధాంతరంగా ఆపేశారట; ఇళ్ళు కట్టిందారన్న సంబరమేకానీ వాటిలో కాపురాలుచేసే అదృష్టానికి నోచుకోలేకున్నామని జర్నలిస్టులు మంత్రిగారికి చెప్పుకొన్నారు. ఆయన అంతా ఓపిగ్గా విన్నారు; అన్నికోర్కెలు త్వరలో తీర్చడానికి ప్రయత్నిస్తామన్నారు. చూద్దాం మరి!

ఎన్జీవోలకు కొత్తగా పొదలకూరురోడ్డు సమీపాన యిచ్చిన ఇళ్ళస్థలాలను మంత్రి చూచారు. జిల్లా ఎన్జీవోసంఘ కార్యదర్శి శ్రీ వి రాధాకృష్ణయ్య, టౌన్ సెక్రటరీ శ్రీ వి లక్ష్మిరెడ్డి ఇళ్ళకోసం ఎన్జీవోలు పడుతున్న యిబ్బందులను మంత్రికి తెలియజేశారు. స్థలాలైతే యిచ్చారుకానీ, ఇళ్ళు కట్టుకునేందుకు డబ్బులేదని; 15 శాతం డిపాజిట్టు చెల్లించాలనే నిబంధనను హౌసింగ్‌బోర్డువారు సడలించి, ఇళ్ళు కట్టించి యివ్వాలని వారు మంత్రినికోరారు. మంత్రిగారు అవును, కాదు ఏమీ చెప్పలేదు.

## ట్యూటర్ల నియామకం— ప్రభుత్వ తిరస్కృతి
వి. ఆర్. కాలేజిలో పాత తేదీతో కొత్తగా జరిగిన నలుగురు ట్యూటర్ల నియామకాన్ని విద్యాశాఖ డైరెక్టరు ఆమోదించలేదని, తిరస్కరిస్తూ ఉత్తరువు వేశారని హైదరాబాదు వార్త. ఈరోజు (29 తేదీ) యూనివర్శిటీ సిండికేట్ మీటింగువుంది; అదికూడా ఈ నియామకాలకు ఆమోదించదేమో!

వ్రతం చెడింది; సుఖం దక్కలేదు!

## విశ్వనాథ సంస్మరణ
లలితకళాభారతి ఆధ్వర్యంలో 20 తేదీ కో. ఆ. బ్యాంకు హాలులో 'వేయిపడగల' స్వామి-కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సంస్మరణసభ జరిగింది. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు.

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి, శ్రీ మోచర్ల రామకృష్ణయ్య, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి, శ్రీ పోలూరు హనుమజ్జానకీరామశర్మ, శ్రీ గుర్రం సుబ్రహ్మణ్యం, శ్రీ ఎం మల్లికార్జునరావు, శ్రీ కె. ఎస్. రామానుజాచార్యులు, డాక్టర్ సి. వి. రామచంద్రరావు, శ్రీ మోనా, శ్రీ నాగభైరవ కోటీశ్వరరావు . వారు వీరు అనియేమి? ఇంచుమించు టౌన్‌లోని సాహితీకారులందరూ విశ్వనాథ వైదుష్యాన్నిగూర్చి, వ్యక్తిత్వ వైశిష్ట్యాన్నిగూర్చి ప్రసంగించారు. 'రామాయణ కల్పవృక్షం' పద్యాలు విశ్వనాథవారు చదివితేనే బాగుంటాయని ఒకరు; ఆ పద్యాలకు అన్వయం ఆయన చెప్పాల్సిందేనని ఇంకొకరు అన్నారు.

జీవితంలో ఎన్నో అనుభవాలను సమగ్రంగా పొందిన పూర్ణపురుషుడు విశ్వనాథ. సనాతన వైదికభాండసాన్ని నిలబెట్టేందుకే ఆయన రచనలు చేశాడన్న అపవాదువుంది. కానీ ఆయన సాహిత్యాన్ని మరింత దీక్షగా, లోతుగా అధ్యయనం చేస్తే, అందులో ఆధునికతను ఆహ్వానించే, ప్రోత్సహించే సన్నివేశాలెన్నో ఎదురవుతాయి. ఆయన నిజజీవితంలో కూడా బ్రాహ్మణేతరులకెంతో ఆలంబనగా వుండేవారు. హరిజనాది బలహీన వర్గాలవారిని ఆదరించడమేగాక, వారికృతులను స్వీకరించి, వారిని సత్కరించిన ఘట్టాలుకూడా ఎన్నో వున్నాయి. ఆయన ఎంత నిష్ఠాపరుడుగా కనబడ్డాడో, అంత సాత్వికుడు- అన్నారు గోపాలరెడ్డిగారు.

లలితకళాభారతి అధ్యక్షుడు శ్రీ బది గురవారెడ్డి వందనాలు చెల్లించారు.

## డి. కె. కాలేజి లెక్చరరు దుర్మరణం
డి. కె. డబ్ల్యు. కాలేజి బాటనీ లెక్చరరు శ్రీమతి కె. సరస్వతి 27 తేదీ కిరోసిన్ స్టౌ ప్రమాదంవల్ల దుర్మరణంపాలయ్యింది.

ఆమెభర్త శ్రీ కె సీతారామయ్య కాళహస్తిలో ప్రోగ్రెస్ అసిస్టెంటుగా వున్నాడు. ఆమె తనభర్తవద్దకు వెళ్ళివుండగా ఈ ప్రమాదం జరిగింది. 25 తేదీ కిరోసిన్ స్టౌ వెలిగిస్తుండగా ఆమె చీరకు నిప్పంటుకున్నదట. బలమైన గాయాలతో నెల్లూరికి తీసుకొచ్చారు. నెల్లూరులో ఆమె సోదరులున్నారు. వెంటనే ఒక ప్రయివేటునర్సింగ్ హోమ్‌లో చేర్పించారు. కానీ 27తేదీ రాత్రి మరణించింది.

శ్రీమతి సరస్వతి వయస్సు 32 ఏళ్ళు. కుమారుడు, నాలుగేళ్ళ కుమార్తెవున్నారు.

## లారీప్రమాదం— ఇద్దరు స్త్రీల మరణం
పెన్న చెక్‌పోస్టువద్ద 19 తేదీ అర్ధరాత్రివేళలో ఒకలారీ ఇద్దరు స్త్రీలను బలితీసింది.

ఇనమడుగునుండి తమలపాకులబండి వస్తుండింది. వెనకనే ఎ పి. ఎఫ్ 3062 లారీదూసుకవచ్చిదాన్ని గుద్దేసింది. బండిలో వుండిన యశోదమ్మ అనే 50 ఏళ్ళ వయస్కురాలు అక్కడికక్కడే చనిపోయింది; అమ్మాయమ్మ (55) అనే మరొకామె ఆస్పత్రిలో మరణించింది. బండిలోని మరికొందరికి స్వల్పగాయాలట.

దుర్మార్గమేమిటంటే – ఇంత దురంతం చేసినలారీ నిముషమైనా ఆగకుండా దబాయించేసింది. ఐతే పోలీసులు చెక్‌పోస్టువద్దనే కావలావుండి, 24 తేదీ తిరుగు ప్రయాణంలో ఆలారీని పట్టేశారు; డ్రయివర్ని అరెస్టుచేశారు. శ్రీకాకుళంజిల్లాదట ఆ లారీ!

రాత్రివేళ లారీల సంచారం చూస్తుంటే అవి పెట్రోలుతో నడుస్తున్నాయా, లేక సారాయిపోసుకొని తూలుతున్నాయా అనిపిస్తుంది!

## పెన్నలో శవం
పెన్నబ్రిడ్జికింద మడుగువద్ద 28 తేదీ ఒక పాతికేళ్ళ యువకుడి శవం తేలింది. పాపం; ఆ అభాగ్యుడెవరైందీ తెలియలేదు. సుడిగుండంలోపడి గరండాలవద్దకు కొట్టుకొచ్చినట్లుంది. నన్నగా, పాలిపోయి, బక్కమనిషిగా ఉన్నాడట. ఎవరో, ఎక్కడివాడో!

## ఇరానీదొంగ దొరికాడు!
సైకిళ్ళమీదవచ్చి, అపరిచితులైన వ్యక్తులను "ఖాదీభాండార్ కహాఁహై," అని, "ఈ బొమ్కా ఎంత?" అని కుశలప్రశ్నలు వేస్తూ, జేబులో వున్న డబ్బును తస్కరించి వుడాయిస్తుండిన ఇరానీగ్యాంగులోని సయ్యద్ అలీఖాన్ అనే అతన్ని పోలీస్ 25 తేదీ పట్టుకుంది.

ఈ అలీఖాన్ నెల్లూరీయుడైన వహాజ్ మహబూబ్‌బాషా తోటి 25 తేదీ విజయమహల్ జంక్షన్‌లో నిలబడివుండిన పొన్నూరు రమణారెడ్డిని పలకరించి, అతని జేబులోని పదిరూపాయలను కొట్టేసి పారిపోతుండగా, ట్రాఫిక్ ఎస్. ఐ. శ్రీ డి. గోవిందరాజులు, డాక్టర్ ప్రభాకరరెడ్డి వగైరాలు తరిమి పట్టుకున్నారు.

ఈ దారిదోపిడి ఆ ప్రదేశంలోనే ఎక్కువగా జరుగుతున్నట్లుంది. అందువల్ల సమయంకోసం ఎదురుచూస్తూ పట్టుకున్నారు.

ఈఇరానీగ్యాంగు వీరికుంట, ఒంగోలులలో కాపురంవుంది. ఏదోవొక రైలులోవచ్చి, నెల్లూరువారి సహకారంతో బాడుగసైకిళ్ళు తీసుకొని దోపిడీచేసుకొని, తిరుగా తమ నెలవులకు చేరుకుంటారట. ఇటువంటి దారిదోపిడీలు కొన్ని నెలలుగా జరుగుతున్నాయి. ఆగస్టు 31 తేదీ విజయమహల్ లెవెల్ క్రాసింగ్‌వద్ద నిలబడివుండిన పోతురెడ్డి వెంకరెడ్డి జేబులోని రూ 1250 లు కొట్టేశారు. జీవలవాసిలి మునసబువద్ద పెద్దమొత్తమే తస్కరించారట. ఇటువంటి సంఘటనలు యింకా వున్నట్లున్నాయి.

వర్తకులు – పోలీసు పరస్పరం సహకరించుకుంటే ఎంత సత్ఫలితం కలుగుతుందో, ఈ ఇరానీవాలా అరెస్టు విదితం చేస్తుంది. ఇరానీగ్యాంగులోని తక్కినవారిని కూడా పట్టుకోగలరని ఆశిస్తాము. పోలీస్ శ్రద్ధకు అభినందనలు.

## కోవూరు కోర్టుముందు రామరావణ యుద్ధం!
విడవలూరులో రెండుపార్టీలున్నాయి- ఒకదానికి పాశం బుజ్జిరెడ్డి, ఇంకోదానికి పూండ్ల వెంకురెడ్డి నాయకులట. కొట్టుకోవడం, కోర్టులకెక్కడం వీరి నిత్యకార్యక్రమంట. మొన్న 23 తేదీ ఏదో కేసు వాయిదాకు రెండుపార్టీల ముద్దాయిలు మొత్తం 24 మంది కోవూరుకోర్టుకు వచ్చారు. కోర్టుకెదురుగా వున్న బావివద్ద చెట్లక్రింద కూర్చున్నారు. తిట్టుకోడానికి, కొట్టుకోడానికి అలవాటుపడినవారు అక్కడమాత్రం ఎట్లా వూరుకుంటారు?- అక్కడా ఏదో పెట్టుకున్నారు. వెంకురెడ్డి పార్టీవాణ్ణి బుజ్జిరెడ్డి పార్టీవాళ్ళు తలమీద బలంగా కొట్టారట. దాంతోప్రారంభమైంది యుద్ధం, అందరూ బండరాళ్ళతో బాదుకోడానికి మొదలుపెట్టారు. రామరావణ యుద్ధమేననుకోండి! తాలూకాఫీసు ఆవరణమంతా గందరగోళంగా అరాచకంగా తయారైంది. ఒకర్నొకరు ఎత్తేసుకున్నారో, ప్రమాదవశాత్తు పడ్డారోగాని ఆ పార్టీవారొకరు, ఈ పార్టీవారొకరు బావిలో పడ్డారు. పరిస్థితి విషమిస్తున్నసమయంలో ఎస్ ఐ శ్రీ కె. రాయలయ్య రంగంలోదూకి దుమ్ముదేపి పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు. బావిలో పడ్డవారిని బయటవేశారు. ఎస్ ఐ సకాలంలో తగినట్లుగా వ్యవహరించకుంటే ఎంతమంది హతులైవుండేవారో అన్నారు ఆ బీభత్సదృశ్యాన్ని చూచినవారు.

ఆ 24 మందిని అరెస్టుచేసి కేసు పెట్టారు. బుజ్జిరెడ్డి పార్టీవాళ్ళు నేరం ఒప్పుకోగా ఆ 13 మందికి తలా రూ 20 వంతున జరిమానా విధించబడింది. వెంకురెడ్డి పార్టీ 11 మంది నేరం అంగీకరించలేదట; 18 తేదీకి వాయిదా వేయబడివుంది.

## రోడ్డు ప్రమాదాలు తగ్గినాయట!
జాతీయ రహదారిమీద సరాసరిన నెలకు ఆరు ప్రమాదపు చావులుంటు వేవట; ఈ నెలలో మూడే సంభవించాయట.

కొత్త ఎస్. పి. శ్రీ ఎస్. సి. ద్వివేది 24 తేదీ నుండి జిల్లాలో పోలీసు సంచారక భద్రతా వారోత్సవాలు (ట్రాఫిక్ సేఫ్టీ వీక్‌కు తెలుగు అనువాదం) జరిపిస్తున్నారు. ట్రాఫిక్ రూలు తెలియచేసే కరపత్రాలు పంచిపెట్టడం; సినిమాహాళ్ళలో స్లైడ్లు, అక్కడక్కడా వాల్‌పోస్టర్లు వగైరాలు వేయించడం; విద్యార్థులకు ట్రాఫిక్ రూల్సు బోధించడం, రోడ్లలో విచ్చలవిడిగా తిరిగే పశువులను బంధించడం – వగైరా కార్యక్రమాలు ఈ వారోత్సవాల్లో జరుపుతున్నారు.

లారీలు బస్సుల హెడ్‌లైటులో సగం వరకు నలుపురంగు పూసేపని పోలీసులే చేస్తున్నారు. ఇప్పటికి 200 వాహనాలకు అట్లా రంగు పులిమినారట. రోడ్డు ప్రమాదాలను ఓవర్‌స్పీడును అరికట్టడానికి తడ నుండి గుంటూరుజిల్లా-బోర్డరు వరకు ఒక నేషనల్ హైవే స్క్వాడ్‌ను నియమించారు. అందువల్ల ఇంతవరకు 209 కేసులు పట్టుకున్నారట. లారీల్లో బస్సుల్లో ఓవర్‌లోడ్‌ను అరికట్టడానికి ముగ్గురు ఎస్ ఐ లను నియమించారు; వారు 44 కేసులు పట్టుకున్నారట. అందుచేత రోడ్డు ప్రమాదపుచావులు సగానికి సగం తగ్గాయని డివై. ఎస్. పి. శ్రీ ఎన్. రామరాజు తెలియజేశారు.

ట్రాఫిక్ నేరాలను విచారించడానికి ఒక మొబైల్‌కోర్టు(సంచారకన్యాయస్థానం)ను ఏర్పాటుచేసే ఆలోచన వుందని ఎస్. పి. శ్రీ ద్వివేది 26తేదీ పత్రికావిలేఖరుల సమావేశంలో తెలియజేశారు. మొబైల్ కోర్టువల్ల నేరవిచారణ త్వరగా జరగగలదని; నేరాలసంఖ్యకూడా తగ్గుతుందని ఆయన అన్నారు. లారీలు, టాక్సీలు, రిక్షాల పార్కింగుకు సరైన చోట్లు నిర్ణయిస్తామన్నారు.

ట్రాఫిక్ కంట్రోలన్నది ఒక్క పోలీసు వల్లనే జరగాలనుకొంటాముకానీ, మనమూ కాస్త ట్రాఫిక్ సెన్సుతో వుండాలని అనుకోముకదా!

## కావలి వస్త్రాపహరణం
కావలిలో 17 తేదీ రాత్రి కృష్ణా టెక్స్‌టైల్స్ వారి గోడౌన్‌లో దొంగలుపడి, షుమారు 30 వేల రూపాయల ఖరీదుచేసే వస్త్రాలు అపహరించుకపోయారట. దర్జాగా లారీతెచ్చి గోడౌన్ ముందు నిలిపి, సరుకు నింపుకొని ఉడాయించేశారట. వర్షంగావుడడంవల్ల చుట్టుప్రక్కల వాళ్ళెవరూ బయటికి వచ్చినట్లులేదు. [illegible], సొంతవాళ్ళే సరుకు తీసుకపోతున్నారేమోనని అనుకొన్నట్లున్నారు.

పోలీసు కుక్క వచ్చిందట. వానవల్ల వాసనగీసన పట్టేఅవకాశంలేకపోయిందట.

చోరకళలలో ఎన్నిరకాలు, ఎన్ని మెళకువలండీ!

## లంచం అరెస్టు
కావలి-రైల్వే పర్మనెంట్ వే ఇన్స్పెక్టర్ జి. రామారావు వానిపల్లి కోటారెడ్డి అనే గ్యాంగ్‌కూలీవద్ద రూ. 200 లు లంచం తీసుకున్నాడన్న నేరంమీద 19 తేదీ అరెస్టుచేయబడ్డాడు. సెంట్రల్ సి. బి. ఐ. సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ ఎన్. శ్రీరాం వేసినవలలో చిక్కిన చిన్నచేప ఇది.

## యర్రగడ్డలు 1–20!
ఇరవైరోజుల క్రితం కిలో యాభైపైసలుండిన యర్రగడ్డల ధర ఒక్కసారి రూ 1-20 కి పెరిగిపోయింది! అతివృష్టి కారణమో, అత్యాశ కారణమో తెలియదు.

ఒక్క యర్రగడ్డలేకాదు; ఉప్పు, పప్పు, మిరపకాయలు, చింతపండు,— అన్నిఅత్యావసరవస్తువుల ధరలూ పెరిగిపోతున్నాయి. కొబ్బరినూనె కిలోకు నాలుగురూపాయలు పెరిగితే, శెనగనూనె రెండురూపాయలు తగ్గింది. మొలగొలుకులు బియ్యం కిలో 50 నుండి 70 పైసలవరకు పెరిగింది; అదీ కల్తీసరుకు. చక్కెర ఫ్రీమార్కెట్‌లో కిలో ఐదు, అక్షరాలా ఐదురూపాయలు!

అవసర వస్తువుల ధరలను అదుపుచేసే వ్యక్తినెలా గమనించడం అవసరం.

## నెల్లూరు బజారు
ధాన్యం ధరలు ఒకడుగు వెనక్కు వేశాయా అనిపిస్తుంది. ఈ రోజు ధరలు—

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి | రు 1050-00 |
| దొంగవంటట్లు | | 820-00 |

---

నెలూరు ప్రి. జి. ము. కోర్టులో
**E. P. 344/75 O. S. 97/63**
నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ –పిటీషనరు
Vs
గట్టుపల్లి చెంచుసుబ్బారావు-రెస్పాండెంటు

ఈ నెంబరు డిక్రీ బాకీకిగాను రెస్పాండెంటు తాలూకు బి షెడ్యూలు దాఖలా స్థిరాస్తియొక్క ఏలంషరతులు నిర్ణయించుటకుగాను సి పి సి. ఆర్డరు 21, రూలు 66 ననుసరించి రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం తే 6-12-76 దికి వాయిదా వేయబడివున్నది. గనుక యీ విషయమై రెస్పాండెంటుకు ఏదైనా ఆక్షేపణలు వున్నయెడల 6-12-76 తేదీ పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలసినది.

—మేనకూరు మోహనరామరెడ్డి
పిటీషనరు అడ్వకేటు

---

## సవరణ
తే 15-10-76 దిగల మా పత్రికలో 8 వ పేజీలో 1 వ కాలంలోని 2 వ కోర్టు పబ్లికేషనులో ఓ. ఎస్ 23/74 కు బదులు ఓ. ఎస్. 231/74 అని చదువుకోవలెను.

—మేనేజరు - జ. శై.

పంచాయతీరాజ్ మంత్రి లక్ష్మణదాస్ పర్యటన

# సూళ్లూరుపేటకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ డివిజన్

## తర్లంపాడు హైస్కూలు భవన నిర్మాణానికి 50 వేలు

తుఫాను వరద తేలాదు, వాటిని యితర వరదలు కూడా వెంబడిస్తాయి. వార్తాపత్రికల్లో నాయకుల ప్రకటనలు వరదలై పారాయి; చదివారుగదా! ఇప్పుడు మంత్రుల పర్యటన వరదలు ప్రారంభమయ్యాయి మన మంత్రి వెంకటరెడ్డిగారు యిక్కడ మునిగి కాళహస్తిలో తేలారు. పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మణదాస్ నిన్న ఆ బీభత్సదృశ్యాలను చూచి నిట్టూర్పు విడిచి పోయారు. పార్లమెంటు శ్రీ సుబ్రహ్మణ్యం పర్యటించారు. ముఖ్యమంత్రి వస్తున్నారు. గవర్నరు సందర్శించబోతున్నారు. ఇంకెవరెవరు రాబోతారో! అందువల్ల వీటిని వరదలనుకోవడం తప్పుగాదు.

విమానంలో తిరుపతికి ఎగరబోతుండిన పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఉకలావు లక్ష్మణదాస్‌ను సంజీవరెడ్డి – జనార్దనరెడ్డి గారలు రైల్లో సూళ్ళూరుపేటకు తీసుకొచ్చారు. లక్ష్మణదాసు మాటలమంత్రి కాదు, పనులమంత్రి. అందువల్ల వారిరాకవల్ల లాభమే కలిగింది సూళ్ళూరుపేటకు ప్రత్యేకంగా, రేపు మార్చివరకు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డివిజను దాస్‌గారు మంజూరుచేశారు. అంటే ఇ. ఇ., ఇద్దరు ఎ. ఇ. లు వగైరా సిబ్బంది అక్కడేవుండి చెరువులు, రోడ్ల పునరుద్ధరణ పనులు చూస్తారు. పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీరు యిప్పుడు సూళ్ళూరుపేటలో వున్నారు; వారిని మరోమూడురోజులు అక్కడేవుండి పర్యవేక్షించవలసిందని మంత్రిగారు ఆదేశించారు. చెరువులు, రోడ్లమరమ్మతుకు 33 లక్షలవుతుందని అంచనావేశారు. హైదరాబాదుకు చేరగానే ముఖ్యమంత్రికి పరిస్థితులు వివరించి ఆ మొత్తాన్ని మంజూరుచేయించగలనని మంత్రి మాట యిచ్చారు.

మధ్యాహ్నంవరకు లక్ష్మణదాస్, సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి, కలెక్టరు అర్జునరావు ప్రభృతులతో సూళ్ళూరుపేట పరిసరాలను చూచారు. తర్లంపాడు, గాంధీనగరం, కోటపోలూరు, ఊహాతీతమైన నష్టానికి గురియైన సూళ్ళూరుపేట గమళ్ళపాళెం మంత్రి సందర్శించారు; వరదబాధితులను పరామర్శించారు

తర్లంపాడు బీద హైస్కూలుకు యిల్లులేదు కొళ్ళఫారం పాలవంటి పూరిపాక వొకటుండేది; మొన్నటి వరదలకు అదీపోయింది పెద్దకొండపల్లో భద్రపరచిన రికార్డు గిర్డుకూడా వరదపాలైంది. లక్ష్మణదాసు ఆ దృశ్యం చూచి, జి. ప. నిధులనుండి 50 వేలతో ఆ హైస్కూలుకు వెంటనే భవననిర్మాణం ప్రారంభించమని, తత్కాలవిద్యాసు నిర్మాణం జనవరి 15 లోగా పూర్తిగావాలని, ఆరోజు తానే స్వయంగా ప్రవేశోత్సవం జరుపుతానని మంత్రి చెప్పారు. ప్రజల విరాళాలులేవు అని స్కూలు కమిటీ నసిగారు; లేకున్నా నిర్మాణం చేపట్టవలసిందేనని మంత్రి ఆదేశించారు.

1958 జలప్రళయంలో నేలమట్టమైన నేతివారిపాలెం త్రిగ గాంధీనగరంగా పేరు మార్చుకొని ట్రంకురోడ్డు అవతలకు మారింది. పేరుమారితే రాతమారుతుందా? ఆ గాంధీనగరంలోని 135 హరిజనుల యిళ్ళు మొన్నటి వెల్లువలకు ఆనవాలు లేకుండాపోయాయి. ఇద్దరు వరదలకు బలి అయ్యారు. హృదయవిదారకమైన దృశ్యం అది. కలెక్టరుగారు ఆ 135 కుటుంబాలను మన్నారుపోలూరుకు మారుస్తున్నారట.

రైలుకట్టకూడా గండ్లుపడిన కోట పోలూరు ప్రాంతాన్ని మంత్రి తిలకించారు. ట్రాంకురోడ్డులోని కాజ్‌వేవద్ద ఒకయానాది యువదంపతులు కాపురముంటుండినారట. రాత్రికి రాత్రి వరదవచ్చేటప్పటికి కార్యవరదపాలైంది: భర్తమాత్రం ప్రక్కనున్న చెట్టుఎక్కి ప్రాణాలు కాపాడుకోగలిగాడట.

సూళ్ళూరుపేట గమళ్ళపాళెంలో 500 యిండ్లయినా వుంటాయి. ఈనాడు వొకేవొక మొండిగోడ మిగిలివుంది. పాషాణ హృదయాన్నికూడా కరిగించే విషాద దృశ్యం అది.

అవన్నీ చూసి మంత్రి లక్ష్మణదాస్ కంటనీరు కరువుకు దింపుకొని భోజనం కూడా లేకుండా తిరుపతికి పోయారు. నూరురూపాయల సహాయంతో తీరే నష్టం కాదిది. ఇంటికి వెయ్యిరూపాయలైనా యివ్వాలి. సానుభూతితో ఎంతైనా ధారాళంగా యివ్వగలంకాని, యింత మొత్తం యివ్వడం సాధ్యమయ్యేపనికాదుగదా!

---

### 2 కోట్లు నష్టం

(12వ పేజీ కొరవ)

చెరువులు (కలెక్టరు4 అన్నారు.) 13 మైనరిరిగేషన్ చెరువులు, నాలగు వరపకాల్వలు తెగిపోయాయి – అది నష్టం. ఎండిపోతూవుండిన 12 వేల ఎకరాల వరి కోలుకొన్నది–అది లాభం.

ఇళ్ళు కూలినవారికి కలెక్టరు 60 వేల రూపాయలు మంజూరుచేశారు. ఆస్తినష్టం, పశునష్టం–అసలు ఏ నష్టమూ వెరటిగి కాలూకాకు అంకగా లేదు

' ' '

కావలి తాలూకాలో తెగిపోయిన సోమవరప్పాడు చెరువు, బ్రాహ్మణక్రాక–కాకమ్మ చెరువులను మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 22 తేదీ చూచారు; రిపేర్లు వెంటనే చేయిస్తామని రైతులకు మాట యిచ్చారు

' ' '

ఆత్మకూరుతాలూకాకూడా అదృష్టం చేసుకున్నట్లే! పెద్దనష్టంలేదు.

బంగారుపేట చెరువుకు 50 గజాల గండిపడిందట. లోగడ ఒకసారి గండి పడితే గ్రామస్థులే తాత్కాలికంగా కట్టుకున్నారట. అప్పుడు పి. డబ్ల్యు. డి. వారు చూచిపోయారట కానీ, రిపేర్లమాట అనుకోలేదట. ఈ వర్షాలతో పూర్తిగా నిరాశచెందినామని ఆ గ్రామరైతులు వ్రాస్తున్నారు.

---

### గృహచ్ఛిద్రం

(మొదటిపేజీ కొరవ)

సంజీవరెడ్డి కలెక్టరుతోటి స్పెషల్‌రైల్లో ఏకాఏకి పోయి ఆ ప్రాంతమంతా తిరిగివచ్చాడు; వాకాడుకు ప్రపంచంతో సంబంధం పునరుద్ధరింపబడగానే జనార్దనరెడ్డితో కలసి వరదప్రాంతాల్లో పర్యటించాడు. వరద ప్రాంతాలకు హుటాహుటిపోయిన మొదటిజనధికారి సంజీవరెడ్డిగారే. వెంకటరెడ్డితో చెప్పడం, వారు వచ్చేదాక వేచివుండడం, వచ్చినతర్వాత వారితోటి కలసి తిరగడం చేయలేదు. వెంకటరెడ్డిగారికి నల్లపరెడ్డి సోదరులతోనైనారు. అంతేకాదు, ముఖ్యమంత్రి విశాఖపట్టణం సంచారంనుండి రాజధానికి చేరి చేరకముందే, ఫోనులో ఆయనకు వరద పరిస్థితులు వివరించి, సహాయానికి అభ్యర్థించి, ఆ బీభత్సదృశ్యాలను స్వయంగా చూడవలసిందిగా ఆయన్ను ఆహ్వానించాడు సంజీవరెడ్డి ఆసమయంలో వెంకటరెడ్డిగారు నెల్లూరులోనే వుండినారు; కాని సంజీవరెడ్డి స్వతంత్రంగనే వ్యవహరించాడు వారిద్దరిమధ్య విభేదాలను, వారిద్దరి మధ్య అగాథాన్ని ఈ సన్నివేశం అద్దంలో చూపుతుందని, మరింత గట్టిగా ధృవపరస్తుందని రాజకీయపరిశీలకుల అభిప్రాయం

మరో ధృవీకరణ కారణంకూడా స్పష్టంగావుంది ఎ. ఆర్. కాలేజిలో నలుగురు ట్యూటర్లను పాత తేదీతో కొత్తగా నియమించడం జరిగింది. అడ్వర్టయిజమెంట్లు, అప్లికేషన్లు, కమిటీ మీటింగులు ఏమీ లేకుండా చట్టవిరుద్ధంగా జరిగిన నియామకాలివి. ఆదిశేషారెడ్డిగారి పేరుమీదుగా జరిగినా, ఇందులో ఆనంవారి ప్రమేయము, బాధ్యతకూడా వున్నదట. ఆ నియామకాలను సంజీవరెడ్డి నిరసించాడు రేపు సిండికేట్‌లో వ్యతిరేకించబోతున్నాడు వెంకటరెడ్డిగారికి కాని, వారి ఇలాకావారికి కాని సంబంధమున్నదని తెలిసి సంజీవరెడ్డి ఈ వైఖరి అవలంబించాడంటే, వారి మధ్య విభేదాలకు అంతకంటే ఏమి నిదర్శనం కావాలి అంటున్నారు పరిశీలకులు.

ఈ విభేదాలు ఎప్పుడు ఉత్పన్నమయ్యాయి? ఎంతకాలంగా కొనసాగుతున్నాయి? అంటే, ఎవరికీతెలియదు. అసలు కలతలకు కారణమేమిటి? అంటే, అసలే తెలియదు. బయటపడితే ఊహాగానాలు అల్లుకోవలసిందేకాని, వారుగా వివరంతకూడా బయటకు పొక్కనీయరుగదా!

పట్టభద్రుల స్థానంలో సంజీవరెడ్డిపోటీ చేసినప్పటి వెంకటరెడ్డిగారి వైఖరియూ, కొందరు అనుమానించారు ఆయన సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి వ్యతిరేకమనేపుకార్లు వ్యాపించాయి. మాధవరెడ్డి అభ్యర్థిత్వానికి కారకుడు వెంకటరెడ్డిగారేనేమాట నర్చింది. సంజీవరెడ్డి గెల్వడం ఆయనకు యిష్టం లేదనే వదంతులు వినిపించాయి. సంజీవరెడ్డి తన అభ్యర్థిత్వాన్నిగూర్చి నేరుగా తనకుచెప్పకుండా ముఖ్యమంత్రితేత చెప్పించాడని వెంకటరెడ్డి అసంతృప్తి చెందాడని అనుకున్నారు. కాని వెంకటరెడ్డిగారు ఎన్నికల రంగంలోదిగి సంజీవరెడ్డికి అరమరలు లేకుండా చేయడంతో ఆ అపోహలు, అనుమానాలు పటాపంచలైపోయాయి వెంకటరెడ్డి–సంజీవరెడ్డి సంబంధం మామూలుగానే కనపడింది. ఆటువంటప్పుడు మళ్ళీ ఎప్పుడు చెడిసింది? ఎక్కడ చెడిసింది? జనార్దనరెడ్డి అజ్ఞాతవాసానంతరం సంజీవరెడ్డి రాజకీయాల్లో పునఃప్రవేశించవల్లకలిగినభయమందే వారి ఈ విభేదాలకు మూలకారణంగా వుంటుందా?

ఏమైనా వీరిద్దరి మధ్య విభేదాల మాట మాత్రం వాస్తవమనే నమ్మవచ్చు. ఒకసారి మనసులో కొరత ఏర్పడితే, అది ప్రతిదానిలోనూ ప్రతిబింబిస్తాయి; ఎంత దూరమైనాపోతాయి. వీరి మధ్య విభేదాలు కూడా ఆ విధంగానే పెరిగి పెద్దవైనట్టున్నాయి. ఇవి 'క్లైమాక్స్'ను అందుకుంటాయో, మధ్యలో సమసిపోతాయో మనకనవసరం. అది పోనీండి. ఈ గొడవలలో జనార్దనరెడ్డి దురభిప్రాయానికి గురియైనట్టున్నాడు. సంజీవరెడ్డి తమకు దూరం కావడానికి జనార్దనరెడ్డి కారణమని వెంకటరెడ్డి వర్గీయుల అభిప్రాయమని వినబడింది. జనార్దనరెడ్డి చేసిన పాపం–రాత్రింబవళ్ళు త్రికరణశుద్ధిగా సంజీవరెడ్డి విజయానికి పనిచేసి, రాజకీయంగా అతని పునర్జన్మకు (పెద్దమాట అనుకోకండి!) దోహదం చేయడమేనేమో! సంజీవరెడ్డి సరదా రాజకీయవాది కాదు. వెనుకచూపు, ముందు దృష్టి, పూహాశక్తివున్న యువకుడు. ఆ 'ఆల్పద్యు'ల జనార్దనరెడ్డి రాజకీయాలు దిద్దరెట్లాలా? అట్లా అనుకోవడం పొరపాటుగాదా? సంజీవరెడ్డి – జనార్దనరెడ్డి యిప్పుడు ఒక కంచంలోతిని ఒక మంచం మీద పడుకున్నారంటారే. అంత సన్నిహితంగా వున్నారు, ఒక్కమాటమీద వుంటున్నారు, ఒకటిగా పయనిస్తున్నారు. వీరి ఈ సాన్నిహిత్యం సహజంగానే జనులలో అపోహలను కల్గించిందేమో!

అనంవారి గృహచ్ఛిద్ర (మేము గృహచ్ఛిద్రమనే అనుకొంటున్నాము) ప్రభావం జిల్లారాజకీయాలమీద ఎట్లావుండబోతుందో ననేది కుతూహలం కల్గించే విషయమే!

---

ఉత్తమతరగతి కుట్టుపనికి
మీ దుస్తులు
సిటీ డ్రసెస్
లోనే
యివ్వండి
ఫోన్ నెం 444

---

నెల్లూరు స్పె. డి. ము కోర్టులో
E. P. 88/73 O. S. 131/59
నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ – పిటిషనరు
Vs
వెంగళంశెట్టి రామకృష్ణయ్య–రెస్పాండెంటు
ఈ నెలకు డిక్రీదారుకిగాను రెస్పాండెంటు తాలూకు నెల్లూరు, మాగంటివారివీధి, వార్డు నెం 13, డోరు నెం 114 గల యిలు తే 6-12-76 ది పై కోర్టు నద్ద యేలం వేయబడును.
డిక్రీదారు విలువ: రూ 350
అమీనా విలువ: రూ 700
—మేనకూరు మోహనరామరెడ్డి
పిటిషనరు అడ్వకేటు

**Andhra Pradesh State Electricity Board**

**TENDER NOTICE**

Separate sealed tenders in the prescribed form are invited by the undersigned for the following works up to 15.00 Hrs. on 16—11—76 and will be opened at 16 Hrs. on the same date.

1) Supply of 10 mm to 12 mm size hard granite machine crushed metal from quarries at Marrichetlapalem near Chimakurthi of Ongole Taluk or from Perur/Ithepalli (near Thirupathi)/Parlapalli or any other nearest quarry where machine crusher is available for the following centres.

a) P. S. C C. Pole Centre, Nellore
b) R. C C. Pole Centre, Gudur
c) R. C. C. Pole Centre, Naidupet

2) Fabrication of 9. 1M. 8. 0 M. anb 7. 5M. long PSCC Poles excluding cost of steel and cement at PSCC Centre, Nellore, but including supply of sand (from pennar river) and casting charges for the P. S. C. C. Poles at Nellore.

Copy of the tender specification can be had from the o/o the Superintending Engineer/Operation/A. P. S. E, Board/Nellore, from 6—11—1976 to 15—11—76 during the Office working hours on remittance of Rs. 5-15 Ps. per specification by way of crossed demand draft in favour of "Chief Accountant/Expenditure/A. P. S. E. Board/Nellore-524 003" payable at State Bank of India, Nellore.

The cost of the specification paid is not refundable under any circumstances. Board is not responsible for postal delays. Telegraphic orders will not be accepted.

Phone : 398 & 718
Grams : 'Operation'
Nellore.

V. V. REDDY
Superintending Engineer,
Operation : Nellore.

**WANTED**

Foreman having Mine Foreman Certificate of Competency (un-restricted) to work in Mica Mines in Sydapuram/Chaganam. Applicants interested may apply stating their Age, Qualifications, Experience and salary expected to—

ADVT. BOX NO 246
Zamin Ryot — Nellore (AP)

## శ్రీ క్రిష్ణా ఫైనాన్సు కార్పొరేషన్ (రిజిష్టర్డు)

3/21, స్టోనుహౌస్‌పేట – నెల్లూరు.

**25 వ డ్రా 25.10.76**

ఒక్కొక్కటికి రూ 310 లు వంతున

1) నెం 475 కనుపూరు రామిరెడ్డిగారు సన్ ఆఫ్ క్రిష్ణారెడ్డిగారు – పొట్లపూడి
2) నెం 153 పల్లిపాలవెంకటక్రిష్ణారెడ్డిగారు సన్ ఆఫ్ క్రిష్ణారెడ్డిగారు – కోవూరు
3) నెం 1602 దేవిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి గారు – ముదివర్తి.

**కొండా రామసుబ్బారెడ్డి**
మేనేజింగ్ పార్టనర్


నెల్లూరు సబ్ కోర్టులో

**I. A. 16/1976 I. P. 14/1971**

ఆర్. రాధాకృష్ణయ్య –పిటీషనరు

1) కె. సుబ్బరామరెడ్డి వగయిరా– –రెస్పాండెంట్లు

5) ఆర్. హనుమాన్‌శింగు, 10) నందం లక్ష్మీనారాయణరావు గార్లకు–

ఈనెంబరున పిటీషనరు డిస్‌చార్జిపైము పొడిగించవలసినదిగా కోరుచూ దాఖలు చేసిన పిటీషన్ మీద మీకు నోటీసుకుగాను తే 9–11–76 దీకి వాయిదా వేయబడినది గాన సదరు తేది పదయం 11 గంటలకు పై కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు విషయం మీ పరోక్షమున తీర్మానించబడును.

–యస్ వి. శర్మ, పిటీషనరు అడ్వకేటు.

**In the Court of the Principal Dt Munisif Kurnool**

**E. P. 33/76 in O. S 371/73**

కలిదేవకుంట తిమ్మన్న, వు ప్ త లా రి తిమ్మన్న –అర్జీదారు (డి. హో. మొహిద్దీన్‌పీ వగైరాలు –రెస్పాండెంట్లు (జె. డి. లు

ఈ పై నెంబరులోని 2 వ రెస్పాండెంటు అయిన రెడ్డి అబ్దుల్ రవూఫ్ సన్ ఆఫ్ లేటు అబ్దుల్ నబీసాబు 7 వ రెస్పాండెంటు మెహరున్నీసా, 2వ వైఫ్ ఆఫ్ లేటు అబ్దుల్ నబీసాబు 8 వ రెస్పాం రెహన, 9వ రెస్పాండెంటు మునీరు, 10వ రెస్పాండెంటు ఆసియా మైనర్లు గార్డియన్ 7 వ రెస్పాండెంటు మెహరున్నీసా గార్లకు తెలియచేయడమేమనగా–

పై అర్జీదారు అమలు అర్జీ దాఖలు చేసి మీ స్వాధీనానుభవములోని స్థిరాస్థిని యాటాచెమెంటు కోరియుండగా, పై కోర్టువారు మీకు సి పి సి. ఆర్డరు 21 రూల్ 66 నోటీసు వుత్తర్వుచేయగా, మీరు సదరు నోటీసు తీసుకొనక, కాలహరణము జరుపుచూ యుండేటందున, మీకు తెలియ చేయునదేమనగా– మీరు పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణ తెలియబర్చుకొనుటకు తే 30–11–76 ది వాయిదా నిర్ణయమైయుండాయున్నది. ఆ దినము పదయం 11 గంటల నుండి మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణను తెలియచేసుకొననియెడల మీ పరోక్షమున తీర్మానము గావించగలరని మీకు తెలియచేయడమైనది.

—యం సత్యనారాయణ, అడ్వకేటు

నందలూరు డి. ము. కోర్టులో

**O. S. No. 106/76**

**A. P. S. E. B. R.** రాజంపేట–వాది

యం, శాలిరెడ్డి –ప్రతివాది

ఈ నెంబరున వాది నిమిద 1144-88 రూపాయలకు దావా దాఖలు చేసినారు. వాయిదా తే 8–11–76 ది వున్నది. అక్షేపణలు వున్నయెడల కోర్టువారితో మనవి చేసుకోవలెను. లేనంతట నీ పరోక్షమందు తీర్మానించబడును.

—వి. లక్ష్మణరావు, అడ్వకేటు-నందలూరు

# శివారెడ్డి పద్యాలు

### అతివృష్టి

అందరు భగవద్భక్తులె
అందరు సైంటిస్టె, మనలె ఆధునాతనులె
ము: మూవెనుకలుగానరు
ఎందుకు డిగ్రీలు? తోకలేటికి? ఔరా!

చిత్తస్వాతవస్తె చీకాకు జడివాన
మామహసమొస్తె మంచుదాస్తి
ప్రకృతినడ్డగించె ప్రాజ్ఞుడొక్కడులేడు
యెగువడిగుగూడ ఎంబ్రహ్మాలు!

ఎన్ని పూరిగుడిశలేటిపాలయ్యాయొ
ఎన్ని జీవకోట్లు మన్నులోన
గలిసిపోయినాయొ, కాంమ్యువచ్చిస్తె
విదిరిస్తె దానికెదురులేదు!

### బొంబయి గల్లంతు

అగ్గిమంటలెగసి ఆకాశయానంలో
వకటిరెండుదేంది వందమంది
మాడుమాడిపోంది మసిబొగ్గులయ్యారు
కుసంగూలినారు రెప్పపాట్లో!

ఏడ బుట్టినారొ, ఎచ్చోటపెరిగారొ,
యెందుకెక్కినారొ ఏర్ మెయిల్లో,
పాయిరిబూడిదయ్యె, పుట్టిందివోకచోట
చావువొక్కచోట దైవలీల!

ఈనాడో ఏనాడో
రానున్నదిచావు, అడ్డురాదెవ్వారల్
అనాడు నీకు, యింతకు
మూనాళ్ళే నీకు ముద్దుముచ్చట నరుడా!

నా యంతవాడులేడని
వోయీ! గర్వించబోకు వోటికుండ యీ
కాయము, పదవులు గిదవులు
ఏయీ నీ వెంటరావు యెరుగవనీవూ!

### ఎంపి జనార్దనరెడ్డి

డొక్కలోనపొడిచి ఎక్కడ్నో మరదాను
ప్రక్కనున్ననన్ను పలకరించె
కవిని యెత్తుబడ్డ కాంగ్రేసుదాసుణ్ణి
తాళగలనె ఎంపి తట్టుదడికె?

తిర్పుదిద్దుతారు, తిడతారు కొడతారు
ఆదరించుతారు, హానిలేదు
పెద్దగాదు, హితులు చేసేది నీమేలు
కొంకె ప్రతిసి, నిజము కొంతవరకు!

### ఔదార్యం

ఇళ్ళుకూలిపొయ్యి యీమధ్య వానల్లా
పేదసాద ప్రజలు బాధపడితె
కోట్లుదీసుకొచ్చి కుమ్మరించేశాడు
కరెక్టేరు దానకర్ణుడేర!

దానమిచ్చె కొంతద్రవ్యమ్ము రెడీగాను,
ఆదరించె కొంత అర్థమిచ్చి
మన విషవృ, నేనుమాత్రమ్ము దప్పిల,
కవులు ధర్మమిస్తె కలిసిరాదు!

### మల్లెమాల

సినిమాల మంచిపెద్దల్ను గురియించి
వల్లెవేసినాడు మల్లెమాల
కొంత కొంత, అబ్బ! ఎంత చక్కనిఅర్ఘ్య
మొంటు, మెడకుశేరె మేకబల్ల!

పాటలల్లుతావు పద్యాలు వ్రాస్తావు
కనని వినని ఎన్నొకథలుగూర్చి
పేర్చి వెండితెరకు తీర్పుదిద్దేటివు
మల్లెమాల! పొగడబల్ల నిన్ను?

### హొటల్ సాంబారు

నద్దిగంపు గాలుసాంబారు బక్కెట్లో
ముంచితెచ్చి కుమ్మరించినాడు
ముక్కుమూసుకొని మూచ్చూసిశేసావు
డబ్బులిచ్చి వడిగ దాబునరిగ!

బజ్జుకొంటువుంటె బాంపాలరాయుళ్ళు,
త్రాగుతుంటె నవ్యనాగరికులు
అడ్డకట్టువంచె అరటొక్క నీదేంది?
వదరకావు నైన్యుపైన జెయన!

—

## ప్రసంగాలు

(3వ పేజీ కొరవ)

దానికి మా సమాధానం: 'గతంగత: కార్యక్రమాన్నిబట్టి కార్యకర్తలు వస్తారు గాని, కార్యకర్తలకోసం కార్యక్రమాలు రావు. ఇప్పుడు కార్యక్రమాలు ముందుకు వస్తున్నవి, వాటికి అనుగుణంగా కార్యకర్తలుకూడా వస్తారు. రాకెక్కడికిపోతారు. రాకపోతే, కార్యక్రమాల విలువ ఏమున్నది?'

ప్రధాని పైచెప్పిన ప్రసంగాలు చేయకముందే Regulated Market S F D A, Farmers Cooperative Service Society, Grameena Bank, Scheduled Banks' Village option. (క్రమబద్ధమైన మార్కెట్టు, చిన్న–అతిచిన్నతరహా రైతాంగానికి సాయపడే సంస్థ, సమగ్రసేవా రైతుసంస్థ, గ్రామీణబ్యాంకు, గ్రామాలను ఏరుకొని వాటి అభివృద్ధికై సాయపడే పెద్ద బ్యాంకులు-) ఇటువంటి పథకాలు అమల్లోనికి వస్తున్నవి. శ్రద్ధగా గమనించదగినవి.

ఇవన్నీ ఆచరణయోగ్యం అయితే, ఎంతో ప్రగతిని సాధించినవారం అవుతాం. కాని, ప్రధాని అన్నట్లు ప్రసంగాలన్నల్ల పనులుకావు. చిత్తశుద్ధి, ధ్యానం, పట్టుదల, శ్రమశీలం అవసరం.

* * *

మన ప్రగతి మరింతవేగం, మరింత నిరాటంకంగా జరగడానికి రాజ్యాంగంలో సవరణలు కావలెనని కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెసు ప్రభుత్వం భావించినది అందుకై బిల్లు ఓత్తు తయారైనది.

ఆచార్య కృపలానీ అధ్యక్షతనకూడిన ఒక సభలో కొత్త పార్లమెంటు వచ్చిన తర్వాత చర్చించడం న్యాయమని అన్నారు.

కాగా, వారూ – వీరుకూడా చాలమంది పునరాలోచనకు దిగడంలో సవరణలలో కొన్ని భాగాలు అ–ప్రజాస్వామికమైనవని భావించడం జరిగింది.

ఆక్షేపించబడిన అంశాల సారాంశమేమనగా, తత్కాలంగా ప్రభువులైనవారు ఎదటివారిపై ఇష్టంవచ్చినట్లు నేరాలమోపి వేధించే అవకాశం వున్నది–ఇది కూడదు.

అట్టి ఆక్షేపణలు రాగానే ప్రభుత్వం పునఃపరిశీలనచేసే ధోరణిలో పడినది.

ఆ భాగాలను మినహాయించి, సవరణలను ఈ పార్లమెంటులోనే ప్రభుత్వం ప్రవేశపెడుతుందా, లేక ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ-కాంగ్రెస్ శాసనసభ్యులపార్టీ కలిసి సూచించినట్లుగా ఇప్పటి పార్లమెంటు నూత్న రాజ్యాంగసభగామార్చి, వ్యవధి తీసుకొని, సాకల్యంగా చర్చించి, తన జీవితాన్ని పొడిగించుకొని, అవసరమైన సవరణలను ఇంకా కొన్నిటిని ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తుందా? అనక్తితో వర్షాకాలాన్ని ఎదురుచూడవలసియున్నది. ఈ పక్షాంతంలోపల కొంత స్పష్టం కావచ్చును.

* * *

రొడీషియా భవిష్యత్తు విషయమై ఒక్క అడుగుమాత్రం ముందుకు పడినది. చర్చలు ఆరంభమైనవి. స్మిత్ నూత్నాలోచనకి, శ్యామవర్ణీయ జాతీయవాదుల పక్షానికి మధ్యేమార్గం ఏర్పడగలదైతే, ఈ వక్షాంతంలోపుగా అది తెలిసిపోతుంది. ఏది ఏమైనాసరే, కథకు కాస్త ముందువెనకగా రొడీషియాలో శ్యామవర్ణుల రాజ్యం నిర్మాణం కాకతప్పదు.

* * *

కాని, అట్టి పరిణామం దక్షిణాఫ్రికాలో రాదట. అది శ్వేతముఖుల దేశమేనట శ్యామవర్ణులు దాదాపు యితర ప్రాంతాలనుంచి ఆ సీమకు జీవనం కోసం వచ్చినారట. జనసృష్టికి ఆసీమలో శ్యామవర్ణులకు కలిగించిన సౌకర్యాలు మరెక్కడా లేవట. వేర్వేరుగా శ్వేతముఖులు, శ్యామవర్ణులు సంలక్షణంగా తమ తమ తెగలకు తగిన గుణంగా వృద్ధిపొందడమే apartheid (వేర్వేరుగా నివాసాలు, వేరు పనులు జరిగే పద్ధతి) లక్ష్యమట ఇదంతా దక్షిణాఫ్రికా ప్రధాన మంత్రి వోర్‌స్టర్ (Vorster) ఉవాచ

ఇలాఉండగా, జాతివివక్షత సహించక, తన పెత్తనం క్రింది నమీబియా ఉపసీమకు స్వరాజ్యాన్ని నిరాకరిస్తున్న దక్షిణాఫ్రికా రాజ్యానికి ఇతర రాజ్యాలు ఆయుధాలు సప్లయి చేయరాదని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో ఒక తీర్మానం వచ్చేసరికి, బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు వీటో ప్రయోగించి దానిని ఎగరగొట్టారు.

ఎన్ని జరిగినా, రొడీషియా తర్వాత దక్షిణాఫ్రికావంతు రాకతప్పదు. త్వరగా రొడీషియాలో శ్యామవర్ణుల రాజ్యం ఏర్పిస్తే, తన సీమజోలికి ఎవ్వరూ రారని దక్షిణాఫ్రికా ముఖ్యుని తలంపు కాబోలు! కాని, తానొకటి తలచిన......!

* * *

చైనాలో నాయకత్వంకోసం పెనుగులాట జరుగుతూవుంటే, అంతటి పెనుగులాటలోనూ చైనా ప్రేల్చిన అణుశస్త్రాన్ని గూర్చి ఆందోళనచెంది, అమెరికా ఇదేమిటని ప్రశ్నించింది. తన సీమలోని తూర్పు భాగాలలో–పెన్సిల్వేనియా వగైరా ప్రాంతాలలో, ప్రేలుడుధూళి పడినందుకు తీవ్రమైన ఆక్షేపణను తెల్పింది

చైనాలో మితవాదులు గెలుస్తారో, అతివాదులు నెగ్గుతారో? ఆ పరిభాషతో మనకు నిమిత్తంలేదు. అది మన రాజ్యానికి భిన్నమైన రాజ్యం. దానితో మనకు సహజీవనం తప్పదు. నేపాళంవంటి రాజ్యంతోనే మనకు చిక్కులు వచ్చినవి. పిమ్మట వాటిని విడదీసుకున్నాము. సిక్కిమును విలీనం చేసుకోవలసి వచ్చింది. అందువలన మన రాజ్యం యొక్క పుష్టి, సౌభాగ్యం, సమర్థవంతమైన నాయకత్వం చైనాతో సంబంధాన్ని మనకు సరసంగా వుంచగలదు. తస్మాత్ జాగ్రత, జాగ్రత!

—

## కోట – వాకాడు

(5వ పేజీ కొరవ)

దానికి స్వార్థంతోచేసిన పనికాదు; అక్కడ మా కవ్వరికి పొలాలులేవు. వాకాడు వారి జనవాడను కాపాడడానికి, క్రిందిగ్రామాల భద్రతకు గత్యంతరంలేక చేయవలసి వచ్చింది అందులో రహస్యమేమీలేదు చీఫ్ ఇంజనీరుగోపాలకృష్ణారెడ్డిని, ఎస్ ఇ. రామమోహనరావును నేనే తీసుకపోయి చూపెట్టాను. వరదలను రాజకీయ స్వార్థానికి వినియోగించుకోవడం నామతంకాదు– అని జనార్దనరెడ్డి వుద్రేకంగా మాట్లాడాడట. "నేనే చేశానని చెప్పుకున్నావ్, చాల సంతోషం" అని శ్రీనివాసుల రెడ్డి వెక్కిరింపుగా సంతసాన్ని వెలిబుచ్చాడట ఫోన్ వద్దకూర్చొని పత్రికా ప్రకటనలు చేయడం తప్ప వూళ్ళు తిరిగావా? అంటూ జనార్దనరెడ్డి శ్రీనివాసులరెడ్డిని నిలదీసి అడిగాడట

ఈ వుద్రేక సన్నివేశంలో మంత్రి వెంకటరెడ్డిగారు జోక్యం కల్పించుకొని, జనార్దనరెడ్డిని మాట్లాడవద్దంటూ కూర్చోమన్నాడట. నీవమైన ఆరోపణలుచేస్తూ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతుంటే చిన్న కిందకి. పనుపారాక. కూర్చోమాడం వుదికంచట్టా జనార్దనరెడ్డి కాస్త వేడిగానే మంత్రిగారికి జవాబు చెప్పాడట సంజీవరెడ్డికూడా లేచి మంత్రిగారి ధోరణిని నిరసించాడట. వెనుకవుండిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి వెటకారంగా వ్యాఖ్యానించాడట– టవున్‌హాల్లో కాలాక్షేపం ఏర్పాటుచేస్తాం. అక్కడ కొట్టుకోండంటూ జనార్దనరెడ్డి, శ్రీనివాసులురెడ్డిగార్లకు సలహాయిచ్చాడట. పెద్ద తలకాయగదా!

అబ్బురుగా–చీఫ్ కమిటీని నామినేట్ చేయడానికి మంత్రి వెంకటరెడ్డిగారికి అధికారమిస్తామని శ్రీ శ్రీనివాసులరెడ్డి ప్రతిపాదించగా, సంజీవరెడ్డి దాన్ని వ్యతిరేకించాడట.

ఈ రచ్చులరాలిళ్ళతో ముగిసిందట ఆ సమావేశం. పత్రికల వాళ్ళకు ప్రవేశం లేదు కాబట్టి 'ట' కారాలు పలకవలసి వచ్చింది. కలెక్టరు తదితర అధికారులు పూర్తిగా ఆనందిస్తు కూర్చున్నట్లున్నారు. ఎమ్. సి., రామిరెడ్డి దశరథరామరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, కాకాని రమణారెడ్డి, బద్దెపూడి పేరారెడ్డి, ఒరేపల్లి వెంకటసుబ్బయ్య ప్రభృతులంతా తమ ప్రాంతంలో వానలు వరదలు తెచ్చిన ముప్పునుగూర్చి మాట్లాడారు.

ఆ సాయంకాలం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ ఆనం వెంకటరెడ్డి ఉదయపు ఘర్షణను ప్రస్తావించి, అవదలో ఎవరైనా ఆ పని (జనార్దనరెడ్డి చేసినపని) చేస్తారని, యిది ఎవరికి నష్టం ఎవరికి కష్టం అని ఆలోచించే వ్యవధికూడా వుండదని అంటూ. శ్రీనివాసులరెడ్డి ఆ విధంగా ప్రచారం చేయడం బాగలేదని, అనవసరంగా ఘర్షణ తెచ్చాడని, ఎమ్.సి. వలె నిగూఢంగా మాట్లాడి వుండవలసిందని వెలిబుచ్చాడట.

ఇదీ సంగతి. ఒకవంక వరదలొచ్చి కొట్టుకపోతుంటే యిక్కడ ఈ విధంగా జరద కొట్టుకోవడం బాగుప్పారంగా వుంది.

—

# పంచాంగం

### సకల శుభకర్మ గుణాధిక ముహూర్తమ్

76 నవంబరు 4తేది కార్తీక శుద్ధ త్రయోదశి గురువారం, రేవతినక్షత్రం, ఉదయం గం.9–05లకు వృశ్చికలగ్న మీనసవాంశ. రవి హోరాసమయమున, గృహారంభ, దేవాలయారంభ, దేవతాప్రతిష్ఠ, వైవాహికాది శుభకార్యములకు తీవాంశామహూర్తం

### స్వాతికార్తె

అక్టోబరు 23 తేది రాత్రి గం. 7 లు మొదలు నవంబరు 5తేది రాత్రి గం. 9-44 వరకు స్వాతికార్తె.

### పరిచయమ్

నవంబరు 10 తేది నిర్దుష్ట సకలశుభ కార్యములకు ప్రాముఖ్యాంశమ్

### అక్టోబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 30 శని | అష్టమి | రా. | 7-48 గం వ. |
| 31 ఆది | నవమి | రా. | 7-14 ,, |

### నవంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 1 సోమ | దశమి | రా. | 7-22 గం.వ. |
| 2 మంగళ | ఏకాదశి | రా. | 8-10 ,, |
| | | | చిలుకు ఏకాదశి |
| 3 బుధ | ద్వాదశి | రా. | 9-51 ,, |
| 4 గురు | త్రయోదశి | రా. | 11-24 ,, |
| 5 శుక్ర | చతుర్దశి | రా. | 1-08 ,, |

నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

—

# జనారణ్య:

## జీవిత వాస్తవికతతో రాజీపడి, సమాజారణ్యంలో లీనమైపోయి వ్యక్తిత్వాన్ని కోల్పోయిన యువతరం కథ!

సత్యజిత్ రే సరికొత్త చిత్రం 'జనారణ్య' ను నెల్లూరు ప్రోగ్రెసివ్ ఫిల్మ్ అసోసియేషన్ వారు 17 తేది ప్రదర్శించారు. ఈ సంవత్సరం జాతీయ అవార్డులలో ఉత్తమ దర్శకత్వ బహుమతి నందుకొన్న చిత్రం.

చదువు సంస్కారం కలిగిన యువతరం సామాజిక వాస్తవికతతో, జీవితపు చేదు నిజాలతో రాజీపడి, క్రమబద్ధంకాని, దారీ తెన్నూ లేని మహారణ్య సదృశమైన జన సమూహంలో కలిసిపోయి, తన వ్యక్తిత్వాన్ని కోల్పోవడం ఈ చిత్రం ఇతివృత్తం.

సోమనాథ్ అనే యువకుడు బి. ఎ. ఫస్టుక్లాసులో పాసు కావల్సినవాడు; కానీ పరీక్షల అలిందరవల్ల, ఎగ్జామినర్ల అవకతవకల వల్ల సాదాగా పాసవుతాడు. అది అతని జీవితంలో ఒక పెద్దషాక్! ఉద్యోగార్థనకై అతను చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమవుతాయి. కడకొక వృద్ధమిత్రుడు సరఫరాచేయడం ఒక్కటే మార్గమని ఈ వ్యవహారాల్లో రాటుదేలిన మిట్టర్ అనే మిత్రుడు చెప్తాడు. సోమనాథ్‌కు ఇష్టం లేదు. కానీ అంత పెద్ద కాంట్రాక్టు దేనికులా తారసిద్ధమకోవడమూ ఇష్టంలేదు. చివరికి దిగజారాడు. ఒక అమ్మాయివస్తుంది.

**'గోపి'**

ఆమె ఎవరోకాదు; తన ప్రాణమిత్రుడి చెల్లెలు కౌనా. సోమనాథ్ దిగ్భ్రాంతిచెంది, మనస్సు వికలమై, ఆకాంట్రాక్టు, ఆగౌరవ అంతా మానెయ్యాలనుకొంటాడు. కానీ ఆమె తాను కౌనా కాననీ; తనపేరు జూతికా అని పదేపదే అబద్ధం చెప్తుంది. కడకు గత్యంతరంలేక, సోమనాథ్ ఆమెను గోయంకాకు అప్పగిస్తాడు. సోమనాథ్‌కు కాంట్రాక్టు వస్తుంది. ఇంట్లోవాళ్ళంతా కాడనే పిమస్యవుంది. దానికి 'జనారణ్య' ఒక సమాధానమని కొందరి అభిప్రాయం.

అదర్శవంతమైన జీవితాన్ని, ఉదాత్తమైన ఆలోచనలను, ఉజ్జ్వలమైన భవిష్యత్తును ఈ సమాజం ఏ విధంగా నలిపి నమిలి తనలో లీనం చేసుకుంటుందో 'జనారణ్య' ప్రతిబింబిస్తుంది. సోమనాథ్ వంటి తెలివైన విద్యార్థి పరీక్షల్లో రాణించలేకపోవడానికి కారణం సామాజిక పరిస్థితులు. అతని పరీక్షాపత్రాలను సరిగా దిద్దలేకపోయిన అధ్యాపకుణ్ణీ నిందించలేము; అతడటువంటి పరిస్థితులలో పని చేస్తుంటాడు. సాదాగా బి. ఎ. పాసైన యువకుడికి ఉద్యోగం దొరక్కపోవడమూ ఈ దేశంలో సహజమే. కడకు సోమనాథ్ సొంతంగా జీవనోపాధికల్పించుకోవడంలో చేదు అనుభవాలను ఎదుర్కోవలసిరావడం కూడా తప్పనిసరే! తప్పేనదిది?— అని



తిరుమూర్తి ప్రొడక్షన్స్ 'భలేదొంగలు'లో సంకెళ్ళతో పిడికెళ్ళు బిగించిన దొరదత్తప్పయం పద్మనాభం, కృష్ణ, మోహన్‌బాబు, నాగభూషణం.

తారసిల్లి, వ్యాపారరంగంలో దిగమని సలహాయిస్తాడు. ఏవో కొన్ని జీవిత విలువలు, సంప్రదాయవాదులు ఏర్పరచుకొన్న అతని తండ్రికి అది నచ్చదు. బినా తన కుమారుడు నిరుద్యోగిగా గడపడం ఇష్టంలేక, పరిస్థితులకు లొంగిపోతాడు.

సోమనాథ్ బ్రోకరేజ్ వ్యాపారం ప్రారంభిస్తాడు. అందులో ఎన్నో అనుభవాలు ఎదురవుతాయి. ఒక కాటన్ మిల్లుకు ఆఫీషియల్ స్టైనర్ సరఫరాచేసే కాంట్రాక్టు వస్తుంది. దాన్ని సాధించాలంటే మిల్లు అధికారి గోయంకాను ప్రసన్నుణ్ణి చేసుకోవాలి. అందుకు అతనికి అందమైన అమ్మాయిని సంతోషిస్తారు.

సత్యజిత్ రే చిత్రాలన్నిటిలోనూ 'జనారణ్య' భిన్నమైందని; ఆయన దర్శకవిధానంలో ఇదొక క్రొత్తమలుపని విమర్శకులంటారు. సత్యజిత్ రే చిత్రాలలో మనకు సాధారణంగా సహజసుందరమైన మానవతా దృక్పథం గోచరిస్తుంది. వాస్తవిక జీవితాన్ని మానవతా కోణాలనుంచి పరిశీలించడం, కవితాత్మక ఊహాస్పందన ఆయనచిత్రాలలో మనకు కనబడుతుంది. ఐతే ఆయన కళాకారుడుగా అద్వితీయుడు, అనన్య ప్రతిభావంతుడేకాని, సామాజిక పరిణామాలకి.కమిట్ అయిన కళాకారుడు వ్వక్తిస్తే, సమాధానం మొత్తం సమాజం చెప్పుకోవాలి. ఐతే దర్శకుడు డెక్క డావాద్యంగా ఈ వ్యాఖ్యచేయడు. సత్యజిత్ రేలోని కళాకారుడిని పైచేయిగా ఉండేది అక్కడే!

వ్యాపారరంగంలో దళారి పాత్రను మనం ఏవగించుకొంటాం. ఉత్పత్తి దారుడికీ, వినియోగదారుడికీ మధ్య దళారు ఉండరాదని, అది దోపిడీ అని మన ఆర్థికశాస్త్రవేత్తలంటుంటారు. కానీ దళారులను సృష్టిస్తున్నదెవరు? వ్యాపార రంగంలో వారికి పని కల్పిస్తున్నదెవరు? వారివల్ల లాభపడ్తున్నదెవరు? ఈ విషయాలు కొంత లోతుగా ఆలోచింపచేస్తుంది చిత్రం. దళారీలమీద సాధారణంగా మనకున్న అసహ్యాన్ని పోగొడ్తుందీచిత్రం. వాళ్లను సానుభూతితో అర్థం చేసుకొనేట్టు చేస్తుంది చిత్రం. అది సత్యజిత్ రేలోని మానవతా దృక్పథం.

నిలువుగా ఎదగాల్సిన యువతరం ఏగుడుదిగుడుగా తయారవుతూంది. సోమనాథ్ వంటి యువకులు నైతికంగా పతనం అయ్యే పరిస్థితులేర్పడ్తున్నాయి. ఆ పతనావస్థ ని మొదటిమెట్టును ఈచిత్రం సూచిస్తుంది. తర్వాత ఏమవుతుంది? సోమనాథ్ భవిష్యత్తు ఏ దారిలో నడుస్తుంది? అతని నైతిక విలువలేమవుతాయి?— అనే ప్రశ్నలకు చిట్టచివరి సన్నివేశం సమాధానమిస్తుంది. జీవిత వాస్తవాలతో

—10 వ పేజీలో




నెల్లూరు 1 వ అ. డి. ము. కోర్టులో

**I A 199/76 O S 284/73**

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటీషనరు

కందికట్టు సుబ్రహ్మణ్యం —రెస్పాండెంటు

ఈ నెంబరు ప్రిలిమినరీ డిక్రి ప్రకారం పైనల్ డిక్రి ఇప్పించవలెనని కోరుచూ దాఖలుచేయబడిన ఈ పిటీషను రెస్పాండెంటుకు నోటీసునిమిత్తం 2-11-76 తేదికి వాయిదా వేయబడియున్నది, గనుక యీ విషయమై రెస్పాండెంటుకు ఏదైనా ఆక్షేపణలు వున్నయెడల తే 2-11-1976 ది పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలసినది.

—మేనకూరు మోహనరామరెడ్డి,
పిటీషనరు అడ్వకేటు

**In the Court of the Subordinate Judge, Anantapur**

**O. S. 5/69 E. P. 37/75**

Between-
N. Ghinna Ramaiah and Others —Petitioners
And-
J. Rama Ranga Reddy died by LR's J. Hussainamma —Respondent

పై నంబరులో ప్రతివాది స్వాధీనానుభవములో యుండు షెడ్యూలు దాఖలా ఆస్తులు పైకోర్టువారిఎదుట 19-11-76 తేదిన బహిరంగముగా యాలము వేయబడును. కావలసినవారు వచ్చి పాటలు చేసుకోవచ్చును.

—షెడ్యూలు—

Lands situate in Anantha pur Registration District in Tadpatri Suh Registration District in Talaricheruvu Village of Tadpatri Taluk.

1) Nature: G. Dry, S. No. 268, A. C: 4 77. Asst: 8-1 0, Hectars: 1.928, Name- చంద్రకుంట చేను.

2) Nature: G. Dry, S. No. 269, outof A. C.: 3-88, 1-91 1/2, Asst: 3-4-0, Hectars: 0.771, Name: చంద్రకుంట చేను.

మొత్తం— య 6-68½ టు.
మొత్తం హెక్టారులు— 2-699

—ఎ. రామనాథరావు,
డిక్రీహోల్డర్ అడ్వకేటు

నెల్లూరు జిల్లా కోర్టులో

**O. P. No. 140 of 76**

In the mattar of-
I) Alla Anuradha, 2) Alla Anitharani, 3) Alla Raja Sekara Reddy, 4) Alla Rajasri- Minors. అళ్ళ శేషమ్మ Testa mentory Property Guardian of the minors —పిటీషనరు

Vs

అళ్ళ రామచంద్రారెడ్డి —రెస్పాండెంటు

ఈ నోటీసు మూలకముగా తెలియ చేయడమేమనగా యీ నెంబరు మైనర్లకు పిటీషను ఎ షెడ్యూలు దాఖలా ఆస్తికి ప్రాపర్టీ గార్డియనుగా పిటీషనరును డిక్లేర్ చేయించవలసినదిగానున్నూ, పిటీషను సి షెడ్యూలుదాఖలా ఆస్తిని పిటీషనరు విక్రయించుటకు పర్మిషను ఇప్పించవలసినదిగా కోరి పిటీషనరు యీ నెంబరున పిటీషను దాఖలు చేసుకొన్నందులకు నోటీసు నిమిత్తం తే 11-11-1976 దీకి వాయిదా వేయబడియున్నది. కావున ఆ నాడు పగలు 10 గంటలకు ఆక్షేపణ లున్నవారు కోర్టులో హాజరయి యేదైనా ఆక్షేపణలున్నయెడల తెలుపుకోవలయును లేనియెడల పరోక్షమునతీర్మానించబడును.

—కె. వి. రమణయ్య,
పిటీషనరు అడ్వకేటు.

# కాల్ గ్యాస్ వినియోగదార్లకు

## —ఒక మనవి—

గ్యాస్ తగినంత ఫిల్లింగ్ స్టాంటులో రానికారణమున 50% కోతతో సప్లయి చేస్తున్నారు. కావున దయయుంచి కిలో సిల్ స్టాం మొదలగువని ఎక్కువగావాడి గ్యాస్ స్టాపు అర్థంటు వంటలకు వుపయోగించుకొనవలసినదిగా విన్నవించుకొంటున్నాము. మాకు గ్యాసు ఎప్పుడు వచ్చేది తెలియటంలేదు. కష్టమర్లు మమారు ఎప్పుడొస్తుందో చెప్పమంటున్నారు. మేము నిస్సహాయ స్థితిలో వున్నాము. దానికి అన్యధా భావించవద్దు. నిజముగ మాకు ఎప్పుడు వచ్చేది తెలియకనే పై విధముగా చెప్తున్నాము. కాబట్టి మా ఇబ్బందిని గమనించమని, మాతో సహకరించమని మరీ మరీ కోరుతూ—

వరదారెడ్డి
రెడ్డి అండ్ రెడ్డి - నెల్లూరు

—వేలం ప్రకటన—

పెద్దాపురం డి. ము కోర్టులో

**O S 315/75 E P 128/76**

కామవరపు జగదీశ్వరి —డి హో.

గుడిమెట్ల వెంకటనారాయణరావు, సాకిన- కట్టమూరు —జె. డి. ఆర్.

పై నెంబరు డిక్రీబాకీకి ప్రతివాది (3వ) తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారియెదుట 30-11-76 తేది పుదయం 11 గం, లగాయితు వేలం కాబడును కావలసినవారుపాడుకోవచ్చును.

—షెడ్యూలు—

తూర్పుగోదావరిజిల్లా, పెద్దాపురం సబు డి. లో చేరిన కట్టమూరు గ్రామం తాలూకు తిరాయితీపల్లం రి. సం. నెం 109/1 పూరా య 2-60 జులో పశ్చిమవైపు య 2-17 లు హె. 0 878 లు హద్దు - [తూ] ఈ నెంబరులో వారి రెడి అప్పారావుగారి భూమి, [ ] మా రెడ్డి గంగరాజుగారి భూమి, [ప] పంటకాల్వ, [ఉ] పంటకాల్వ సదరు హద్దుల మధ్యనున్న భూమిన్ని అందలి నానావిధ ఫలవృక్షములు, యీతిమెంటు హక్కులు వగైరానహా- ప్రతివాదికి పూరాహక్కు.

కామవరపు వీరేశ్వరరావుగారిపేర తే 25-5-73 దిని రూ 3000 లకు గల అస్వాధీనంతనఖాబాకీయున్నూ, 20-9-73 తేదిని రూ 2000 లకు గల అస్వాధీనం తనఖాబాకీయున్ను లోబడి వేలంకావలెను పై రెండు తనఖాలు లోబడి వాదికిమ్మకు రూ 3000-00 లు. మిగతా వివరములు కోర్టు నాజరుగారివద్ద తెలియజేయబడును.

—దావలి లక్ష్మీనారాయణరావు,
వాదితరపు అడ్వకేటు

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

**E. P. 346/74 O: S. 72/61**

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటీషనరు

యడవల్లి రమణయ్య —రెస్పాండెంటు

ఈ నెంబరు డిక్రీబాకీగాను రెస్పాండెంటు తాలూకు నెల్లూరు సర్వే నెం 342 య 3-47 సెంట్లులో య 1-05 సెంట్లు తే 22-11-76 ది పై కోర్టువద్ద యాలం వేయబడును. డిక్రీదారు విలువ రు 5000, అమీనా విలువ రు 12700.

—మేనకూరు మోహనరామరెడ్డి
పిటీషనరు అడ్వకేటు

**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 25—00 |
| 6 మాసములకు | రు 13—00 |
| విడిప్రతి | రు 00—50 |

## స్వాగతం



డా. బి. సుందరరామిరెడ్డి
M. B., B. S.

నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకా ప్రజల ప్రశంసాపాత్రులైన డా॥ బి. సుందరరామిరెడ్డిగారు తమ విదేశ పర్యటనను విజయవంతముగా ముగించుకొని స్వదేశము తిరిగివస్తున్న శుభసమయంలో మా హార్దిక స్వాగతం.

ఇట్లు,
మిత్రబృందం.

---


అనంతపురం డి. జడ్జిగారి కోర్టులో

E. P. 55/72 S. C. 15/64

G. Narasimha Reddy —Decree Holder

J. Guramma and others —J. Debtors

—యాలం నోటీసు—

పై నెంబరులో షెడ్యూలు ఆస్తిని తే 12-11-76 దీన వుదయం 11 గంటలకు వేలం వేయుదురు కొనదలచినవారు పై కోర్టువారియెదుట పై తేదీన యాలంలో పాల్గొనవచ్చును.

—షెడ్యూలు—

అనంతపురం రి. డి. మరియు స. రి. డి. అనంతపురం బుక్కిచెర్ల గ్రామంలో వుండు ఆసెస్మెంటు నెం 179, డి నెం. 2/57 కు చెక్కుబంది- [తూ] తుసవ చక్కిరప్ప యిల్లు [ద] గ్రామనత్తంస్థలం [ప] గ్రామనత్తం బయలు, [వు] వడిక్ రస్తా- తూ-ప 4 గః వు-ద 5 గ. ½ భాగము మాత్రము. వ్యాల్యు రు 600

—పి. కోనప్పశాస్త్రి, అడ్వొకేటు

---

తెనాలి ప్రిన్సిపల్ సబుకోర్టులో

E P 180/1975 O S 86/1973

Between-

రావి మాణిక్యమ్మ వగైరా —డిహోలు

And-

మేడా సుబ్బులు వగైరా —జె. డి. లు

జె. డి. ల తాలూకు వేలం కావలసిన స్థిరాస్థి వివరం- గుంటూరు డి. తెనాలి మున్సిపల్ 8 వ వార్డు 4 వ బ్లాకు, డోర్ నెం 192 యు 0-11 టులో 208⅓ చ గ. స్థలము అందులోని టెర్రేస్డ్ బిల్డింగ్సునకు హద్దులు- [తూ] నందిరాజు సాంబశివరావు స్థలం 46 అ, [ద] వల్లాదివారివీధి 47⅓ అ. [ప] అద్దాలవారివీధి 45 అ. [వు] 1 వ జె. డి. అర్. స్థలం 37 అ. యీ లోగా యున్న టెర్రేస్డ్ బిల్డింగునూ, సదరు బిల్డింగునకు సంబంధించిన యూజ్ ద్విశిష్టసామానున్నూ, ఇ. సి. దాఖలా- సదరు ఆస్తిని రావి బుల్లెమ్మగారు రావి అమరయ్యగారికి 19-6-63 తేదీన 4242 రూపాయలకు తనఖా హామీ ట్రాన్సుఫరు చేసినట్లు కనవడుచున్నది. షరా- సదరు అన్యాక్రాంతము దావా తనఖాకు దఖలా అయినందున ఇ. సి. దాఖలా అన్యాక్రాంతమునకు లోబడనవసరములేదు

డి. హోల వ్యాల్యు : రూ 8000

అమీనా వ్యాల్యు : రూ 15000

వేలం వాయిదా : 22-11-76

—దావులూరి హరిహరప్రసాద్, డిక్రీహోల్డరు తరవు అడ్వకేటు


---

# వేదం వేంకటరాయశాస్త్రి

(3వపేజికొరవ)

ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. ఆ కుమారుల్లో ఒకరు- ఆనాటి చరిత్ర పరిశోధకుడు, పండితుడూ అయిన వేంకటరాయశాస్త్రి.

శాస్త్రిగారు క్రిస్టియన్ కాలేజీలో వుండగా 1897 లో బి. ఎ. పరీక్షకు కూచున్నారు. ఇంగ్లీషు, సంస్కృతాల్లో కృతార్థులయ్యారు. కానీ మరొక సబ్జెక్టు పోయింది. తర్వాత మళ్ళీ పరీక్షకు కూచోలేదు.

శాస్త్రిగారికి తెలుగుమీద అపారమైన అభిమానం. రానురాను ఆయనదృష్టి సంస్కృతంమీద లగ్నమైంది. 1879 ప్రాంతాల్లో, సంస్కృతంలేని తెలుగు వనికిరాదనే అభిప్రాయానికివచ్చి, సంస్కృతకావ్య నాటకాదులను, లక్షణగ్రంథాలను అధ్యయనంచేసి, ఆభాషలో పండిన పండితులయ్యారు. వీరొకసారి తమిళానికి పరీక్షకులుగా వుండినట్లు తెలుస్తూంది; కానీ తమిళంలో ఏగ్రంథమూ వ్రాసినట్లులేదు.

వేదం వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్సువారు 1940లో ప్రకటించిన పట్టికననుసరించి, శాస్త్రిగారి కావ్యాలు 59. అందులో సంస్కృతగ్రంథాలు- నవ్యాఖ్యానాలు 15. ఆంధ్ర గ్రంథాలు- పద్యకావ్యాలు 9; నాటకాలు 10; సులభ వచన గ్రంథాలు 6; లక్షణగ్రంథాలు 4; ఉపన్యాసాదికాలు 15. ఈ పట్టికలో చేరనివి- భర్తృహరి శతకత్రయం, దిగంబరక్షేత్ర మాహాత్మ్యం.

తన గ్రంథాలను అచ్చువేసుకోవడం కోసంగా 1890 ప్రాంతాల్లో శాస్త్రిగారు జ్యోతిష్మతి ముద్రాక్షరశాలను స్థాపించుకొన్నారు. అది కొంతకాలం నడిచి నిలిచిపోగా, తిరిగి 1908 లో మరొక ప్రెస్సు ప్రారంభించారు క్రిస్టియన్ కాలేజి ఉద్యోగం నుంచి విరమించుకొన్న తర్వాత శాస్త్రిగారికి ప్రెస్సు నిర్వహణ భారమనిపించింది. పైగా అప్పుల పాలయ్యారు. అంతటితో శాస్త్రిగారు సంసారాన్ని, ప్రెస్సును 1914 లో మద్రాసు నుండి నెల్లూరు తరలించి, మూలపేటలో ఒక బాడుగ ఇంట్లో చేరారు. ఐతే ఇక్కడ వారికి శుష్కప్రియాలు, శూన్యహస్తాలే ఎదురయ్యాయి. అందుచేత త్వరలోనే తిరిగి మద్రాసుకు మకాం మార్చారు. 1919 లో ప్రెస్సు అమ్మివేశారు; కానీ పుస్తక ప్రచురణమాత్రం యథా ప్రకారం సాగుతుండింది.

చివరికి శాస్త్రిగారు 1921 లో మద్రాసును వదలి, స్థిరనివాసం ఏర్పరచుకోడానికి నెల్లూరు చేరారు. రంగనాయకులపేటలో ప్రక్కప్రక్కనున్న రెండిళ్ళను రూ 4715 లకు కొనుగోలు చేశారు. అందుగ్గాను మద్రాసు- ముత్యాలపేటలో మల్లికేశ్వర గుడివీధిలోని ఇంటిని అదుమానం పెట్టాల్సివచ్చింది.

శాస్త్రిగారు ఆ ఇళ్ళలో చేరారు; నెల్లూరులో స్థిరపడినట్లే వుండింది. కానీ ఇక్కడ వారికి వరంబడి యేమీలేదు. పైగా అప్పు పెరిగిపోతూంది. ఇంతలో 1922 డిసెంబర్లో కుమారుడు మరణించాడు ఆ పరిస్థితులు ప్రాబల్యంవల్ల శాస్త్రిగారు తిరిగి 1926 లో మద్రాసు చేరుకున్నారు. అప్పటికి హెచ్చుతక్కువ ఎనిమిదివేలు అప్పు తేలింది. ఆ ఆపత్సమయంలో ఇందుకూరుపేట వాసి గునుపాటి యానాదిరెడ్డిగారు శాస్త్రిగారికి ఆప్తులయ్యారు. శాస్త్రిగారికి, తదనంతరం వారి కుటుంబానికి యానాదిరెడ్డిగారు ప్రతియేడూ ధాన్యం యిచ్చి ఆదుకున్నారు. అంతేకాదు; శాస్త్రిగార్ని ఋణవిముక్తులను చేయడానికి యానాదిరెడ్డిగారు పూనుకొని, విరాళాలు సేకరించి, 1928 డిసెంబర్లో రు 9698 లు ఇచ్చారు. దాంతో శాస్త్రిగారి బాధలు తీరిపోయాయి. తర్వాత ఆరునెలలలోగానే, 1929 జూన్ 18 తేదీన శాస్త్రిగారు పరమపదించారు.

శాస్త్రిగారు ఏవయస్సులో గ్రంథరచన ప్రారంభించిందీ తెలియడంలేదు. 1883లో ఆయన 'స్త్రీ పునర్వివాహ దుర్వాద నిర్వాపణము' ప్రకటింపబడింది. అప్పట్నుంచి 1927 దాకా దాదాపు ప్రతియేడూ వారి రచనలు ప్రచురితమయ్యాయి. 1927 లో ఆముక్తమాల్యదా వ్యాఖ్యప్రచురింపబడింది.

శాస్త్రిగారి గ్రంథాలనుగూర్చి వ్రాయడానికి ఈవ్యాసం చాలదు. శృంగారనైషధం, ఆముక్తమాల్యద కావ్యాలకు వారు చేసిన వ్యాఖ్యానాలవల్ల వాటిలోని అనేక ఘట్టాలు సుస్పష్టమయ్యాయి. వారి కథాసరిత్సాగరం, దశకుమార చరిత్ర ఆంధ్రభారతికి వెలలేని కానుకలు. రఘువంశ మేఘసందేశ కుమారసంభవాది కావ్యాలకు మల్లినాథవ్యాఖ్యతోపాటు తెలుగు అర్థాలు కూడా సమకూర్చి సంస్కృతభాష నేర్చుకొనేవారికి ఎంతోమేలు చేశారు. ఆయన ప్రతాపరుద్రీయం ఒక మహానాటకంగా ఆంధ్రదేశంలో ఎనలేని ఖ్యాతి నార్జించుకున్నది.

1875 ప్రాంతాల్లో మద్రాసులో సి. కె. ఎస్. ప్రెస్సు నుంచి వెలువడుతుండిన 'జనవినోదిని' అనే మాసపత్రికకు శాస్త్రిగారు సంపాదకులుగా కొంతకాలం వున్నారని తెలుస్తూంది. మద్రాసులో ప్రకటింపబడ్తుండిన 'సూర్యాలోకము' అనే తెలుగు పత్రికతోనూ వీరికి సంబంధం వుండేది.

సూర్యరాయాంధ్ర నిఘంటువులో శాస్త్రిగారికి మొదట్నించీ సంబంధం వుండింది; సంపాదకవర్గంలో వారే మొదటివారుగా వుండేవారు. కానీ నిఘంటు కార్యాలయం మద్రాసునుంచి కాకినాడకు మారడంతో దాంతో శాస్త్రిగారి సంబంధాలు తెగిపోయాయి

శాస్త్రిగారు ఆంధ్రదేశమంతటా గౌరవ సత్కారాలు పొందారు. 1922 జనవరి 14 తేది, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మద్రాసుకువచ్చినపుడు, శాస్త్రిగార్ని స్వర్ణహస్తకంకణంతోబాటు శాల్వలతో సన్మానించారు. మరుసటి నెలలోనే గద్వాలు రాజాగారు శాస్త్రిగార్ని తన సంస్థానానికి ఆహ్వానించి, బంగారు తోడాలు, దుశ్శాలువాలు, రూ. 600 లతో సన్మానించి పంపారు. 1922 ఆగస్టులో నెల్లూరు పురమందిరంలో జరిగిన సభలో శంకరాచార్యులవారి ద్వారకాపీఠం తరపున శాస్త్రిగారికి నెలకు రూ 150 లు యిచ్చేటట్లు ప్రకటింపబడింది ఆసభలోనే శాస్త్రిగారికి మహామహోపాధ్యాయ, సర్వతంత్ర స్వతంత్రాది బిరుదుల కూడా ఇవ్వడం జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి 'కళాప్రపూర్ణ' బిరుద గౌరవం స్వీకరించిన మొట్టమొదటివారు శాస్త్రిగారే! వర్ధమాన సమాజంవారు 1932 డిసెంబరు 5 తేదీన తిక్కన గ్రంథాలయానికనుబంధంగా శాస్త్రిగారిపేర ఒక సంస్కృత గ్రంథాలయం నెలకొల్పారు; వారి వర్ధంతి సభలను నిరవధికంగా నిర్వహిస్తున్నారు —సశేషం.

---

## విశ్వనాథ అస్తమయం

(3వ పేజి కొరవ)

నలువ కలవిగానివని
ఆదిశేషుని కవ్వగిద్దామా
ఆదీ ఉదరదేమో
నేయువడగలదొర
'వేయువడగల'దొరను పొగడితే
మళ్ళీ ఆత్మస్తుతి

★ ★ ★

ఆ బ్రాహ్మీమయమూర్తి
బ్రహ్మతిమ్మను చేరుకున్నా
ఆ రసవద్రామాయణకర్త
చిప్పలోగానిశివ్వి
వేయువడగలసీద బిగతలందినా
ఆ విశ్వనాథుడు
బిరావతాన్ని కాదని
నందినెక్కి కైలాసగామియైనా
అవనిపై ఆంధ్రసాహితి
వర్ధిల్లినంతవరకూ
ఆంధ్రులకు పౌరుషమూ, ప్రశస్తి
మిగిలివున్నంతవరకూ
అతనికీర్తి మూర్తి
అజరామరమై నిలుస్తుంది
అనంతమై జ్వలిస్తుంది.

---

## లా-బొనిటా

(4వ పేజి కొరవ)

వుంటుంది అందుచేతనే ఈ పళ్ళ అనడానికి, పచ్చళ్ళు మొదలైనవి తయారుచేయడానికి ఎంతో బాగుంటాయి.

ఇప్పుడు అమలులోవున్న యితర టొమేటో రకాలకంటె లా-బొనిటారకం టొమేటో పళ్ళు ఎక్కువకాలం నిలవవుంటాయి. నమంబరు ఆఖరివారంలో (వేసవిపంటగా) నారును పాతిన 'పూసా ఎర్లీ డ్వార్ఫ్' టొమేటో రకంకంటె లా-బొనిటా 20శాతం ఎక్కువపంట నిస్తుందని తేలింది. లా-బొనిటా ఒక్కొక్క చెట్టుకు సుమారు 1.2కి గ్రా. బరువుతూగే 25 వళ్ళనిస్తుంది.

### నాటే పద్ధతి

లా-బొనిటా టొమేటోరకం కనుక మొక్కకు మొక్కకు మధ్య 30 సెం. మీ; వరుసకు, వరుసకు మధ్య 45 నుండి 50 సెం. మీ. దూరంవుండేట్టు నాటవచ్చును. మొట్టమొదట అమెరికాలో లా-బొనిటా రకాన్ని పరీక్షించుటకు పెంచినప్పుడు హెక్టారుకు 20 నుండి 60 టన్నుల పంట నిచ్చింది.

'పూసా ఎర్లీ డ్వార్ఫ్', 'పూసారూబీ' రకాలు వాడు తెగులుకులోనుకాగా, లా-బొనిటా రకం ఈ తెగులును తట్టుకొనగలదని తేలింది.

### పళ్ళకు మంచిధర

నారు మొక్కలను నాటిన 100 నుండి 110 రోజులకు లా-బొనిటా మొదటికోతకు సిద్ధమౌతుంది. ఈ విధంగా 35 నుండి 40 రోజులవరకూ పళ్ళనిస్తూనే వుంటుంది.

'పూసాఎర్లీడ్వార్ఫ్' టొమేటొ రకం కంటె 10 రోజులుముందుగా లా-బొనిటా పళ్ళనివ్వడం ప్రారంభించినా, 'పూసా ఎర్లీడ్వార్ఫ్' కాపు నిలిచిపోయిన తరువాత 15 నుండి 20 రోజులవరకూ, అనగా- జూన్ 15 వ తేదీవరకూ వళ్ళ నిస్తూనే వుంటుంది. అందుచేతనే జూన్మాసంలో ఈ టొమేటోపళ్ళకు మంచిధరవస్తుంది.

లా-బొనిటా మొక్కలకు ఆకులు గుబురుగా వుండుటచే ఈ పళ్ళకు ఎండ దెబ్బ తగలకుండా మంచిరక్షణవుంటుంది ఈ టొమేటో పళ్ళ చర్మం దళసరిగా వుండుటవల్ల ఇతర రకాలవలె దూరప్రాంతాలకు రవాణాచేయునప్పుడు పాడైపోవు. డబ్బాలలో నిలువచేయుటకు కాని, టొమేటో సాస్, కెచప్, రసం మొదలైనవి తయారుచేయుటకుగాని లా-బొనిటా టొమేటోరకం ప్రశస్తమైనది.

### విత్తనాలు లభించేచోటు

లా-బొనిటా టొమేటో విత్తనాలను హెడ్, ప్లాంట్ ఇంట్రడక్షన్ డివిజన్, ఐ. ఎ. ఆర్. ఐ న్యూఢిల్లీ - 12 అనే చిరునామాకు వ్రాసి తెప్పించుకొనవచ్చును

---

## విత్తనాలు

(4 వ పేజికొరవ)

మొలకెత్తిన విత్తనములను నేరుగా నాటేపద్ధతికి శక్తివంతమైన మొలకలుగల పాట్లీరకము / వరివిత్తనములను ఉపయోగించాలి. అంతేకాక, తగుమాత్రముగా పిలకలుపెట్టి, ఒరిగిపోని వరిరకములను ఉపయోగించాలి. యంత్రసహాయముతో ఈ విత్తనములను నాటినట్లయితే చేతితో నాటేపద్ధతికంటే ఖర్చు తగ్గుతుంది. ఈ విధముగా వరుసలలో నాటుటవలన కలుపు తీయుటకు రోటరీ వీడరను ఉపయోగించవచ్చును.

---

## జనారణ్య

(9వ పేజికొరవ)

అతను రాజీపడక తప్పని పరిస్థితి నిసమాజం కల్పించింది. ఆదేశంలోని కోట్లాది యువకులమాదిరే అతడూ ఆశక్తుడు; ఎదురీదలేక పోతున్నవాడు. తాను చేస్తున్నది సరిహాలినపని అనే స్పృహ కల్గివుండీ, అదానినే అనుసరించవలసి వచ్చింది. ఒకసారి దిగజారిన ఆ యువకుడు, ఇక ఎంతగా పతనం కావడానికైనా సిద్ధంకాకతప్పదు. ఆతరొక విషవలయంలోకి ప్రవేశిస్తాడు. ఇక అందులోంచి బయటపడటం అసాధ్యం. అదే సత్యజిత్ రేలోని సామాజికదృష్టి.

'జనారణ్య'లోని ఒక్కొక్క పాత్ర వెనుకా ఒక్కొక్కగాథవుంది. ప్రత్యేకాడ్డి బయటపడ్తాయవి. అన్న నిరుద్యోగం, నిష్పాయ స్థితిలోవున్న సంసారం, పూటగడవని పేదరికం - వీటివల్ల పడుపుగత్తెగా మారిన కౌనా ఒక కథావస్తువుకు సరిపడేంత పాత్ర. రెండే రెండు సన్నివేశాల్లో కనిపిస్తుందామె. తనను గురించి ఏమీ చెప్పుకోదు. కానీ ప్రేక్షకుడికి ఆమె కథంతా తెలుసు. బ్రతకనేర్చిన మిట్టర్ది మరొకగాథ. అతడు సోమనాథ్ భవిష్యత్ రూపం. బడా వ్యాపారులను వలలో వేసుకోడానికి, వారిని తృప్తిపరచడానికి అతను ఎన్ని అగచాట్లయినా పడాలి

—ఇట్లా ప్రతి పాత్రలోనూ నిండుదనం కనిపిస్తుంది. ఈ వ్యవస్థకు బలి అయిపోయిన, దగాపడిన మనుషులుగా కనబడ్తారు. వారి జీవిత చరిత్రాలపట్ల ప్రేక్షకుడికి అంతులేని సానుభూతి ఏర్పడుతుంది. మానవతా దృక్పథం కల్గిన దర్శకుడు ఆశించేది అదేకదా! మానవతా దృక్పథాన్ని మించి, సామాజిక వర్గదృష్టికి ప్రాధాన్యమిచ్చే దర్శకుడు మరొక విధంగా, మరొక కోణంనుండి ఈ ఇతివృత్తాన్ని దర్శిస్తాడు. అక్కడే సత్యజిత్ రేకు, మృణాల్సేన్కు తేడా!

---


కర్నూలు జిల్లా జడ్జి కోర్టులో

O. P. No. 23/76

మైనరు షేక్ మహబూబ్ సాహెబ్ —అర్జీదారు

రఫీషా బేగము —రెస్పాండెంటు

పై నెంబరు అర్జీదారు, తన మైనరు కుమారుడుఅయిన షేక్ మకబూల్బాషాను రెస్పాండెంటు స్వాధీనము తప్పించి తన స్వాధీనవర్చులాగున పై కోర్టులో పై నెంబరుగా అర్జీదాఖలుచేసివుంటున్నారు అందు విషయము ఎవరికైన ఆక్షేపణ వున్నచో తే 18-11-76 దిన వుదయం 10 గంటలకు పై కోర్టులో హాజరయి ఆక్షేపణ తెలుపుకోవలయును.

—డి సి. సుబ్బన్న, పిటిషనరు అడ్వొకేటు


---


## జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 25-00 |
| 6 మాసములకు | రు 13-00 |
| విడిప్రతి | రు 00-50 |

# జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

## కోవూరులో ఎక్సరే

డాక్టరు అరిశేషారెడ్డి తన వైద్యశాలలో ఎక్సరే యంత్రాన్ని పెట్టి, 14 తేదీ దానికి విద్యుచ్ఛక్తి ఎస్. ఇ. శ్రీ వి. వి. రెడ్డిచే ప్రారంభోత్సవం చేయించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కాటంరెడ్డి వెంకటరామరెడ్డి, నెల్లూరుకంటే రేటు తగ్గించి సామాన్యజనానికి అందుబాటులోనుంచవలసి దిగా సలహా యిచ్చారు డాక్టరుగారు ఆ సలహాను అవశ్యం పాటించగలమన్నారు.

ఇది 30 వేల రూపాయల యంత్రం. డాక్టర్లు పల్లెటూళ్ళను ఎన్నుకొని, అన్ని ఆధునిక సౌకర్యాలను అమర్చుకొని ప్రాక్టీసు చేయగలిగితే, పల్లెవాసులకు మహోపకారం చేసినవారవుతారు. ఈవిషయంలో డాక్టర్ అరిశేషారెడ్డి దాదాపారనే చెప్పాలి.

## దుత్తలూరు చక్కెర

చక్కెర పంపకం సరిగాలేదట. బ్లాకులో కిలో 6, 7 రూపాయలట అయ్యా వార్లు గోలపెడుతున్నారు అధికార్లు చెప్పే పట్టించుకోవడంలేదు; కావలి ఆర్. డి. ఓ. గారైనా న్యాయం కల్గించాలని వారివినతి.

పల్లెల్లో అన్నిచోట్ల చక్కెరపంపకం ఈవిధంగానే వుందండీ!

## అటెండర్ల యూనియన్

జిల్లాపరిషత్తు హైస్కూళ్ళలోని లైబ్రరీ, లేబొరేటరీ అటెండర్లు యూనియన్‌ను నెలగొల్పుకొని, దాన్ని రిజిష్టరుచేసుకొని కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఎస్ వి. ప్రసాదరావు (చెన్నవల్లిపాళెం) అధ్యక్షుడు; ఎన్. చంద్రయ్య (దుత్తలూరు) ఉపాధ్యక్షుడు; వి. సాంబయ్య (రింతల పాళెం గట్టుపల్లి) కార్యదర్శి; ఎన్. చిట్టిబాబు (సూళ్ళూరుపేట) జాయింట్ సెక్రెటరీ; ఎన్. రామచంద్రయ్య (నిడిగుంట పాళెం) ట్రెజరర్.

## సంతాపం

బుచ్చివాసి, సిద్ధనకొండూరు హైస్కూలు టీచరు శ్రీ బి. సుబ్రహ్మణ్యం మరణానికి ఉపాధ్యాయ విద్యార్థి బృందం 16 తేదీ సభచేసి వారి ఆత్మశాంతికి సజల నయనాలతో భగవంతుని ప్రార్థించి, వారి కుటుంబానికి సంతాపం తెలియచేశారు.

## పాతనాపురం
## పరిమిత కుటుంబం

ఆత్మకూరు తాలూకా పాతనాపురం మహిళామండలి సమావేశం, ఎ. ఎస్. పేట హెల్త్‌సెంటరు సిబ్బందితో, శ్రీమతి మాంపాటి వెంకటసుబ్బమ్మ అధ్యక్షతన జరిగింది. కుటుంబనియంత్రణ ప్రచారకురాలి వుపన్యాసబలంతో 20 మంది మహిళలు ట్యూబెక్టమీ చేయించుకోడానికి అప్పటికప్పుడు ముందుకు వచ్చారట. నచ్చచెప్ప గలిగేవాడుంటే, పరిమిత కుటుంబానికి అంగీకరించనివారెవరుంటారు?

## తుమ్మగుంట
## కుంభాభిషేకం

శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామికి 13 తేదీ రుద్రాభిషేకసహిత మహాభిషేకం జరిగింది. ఏడుగంటలసేపు జరిగిన అభిషేకంతో స్వామి వారు మునిగితేలారట అనావృష్టి నివారణార్థం, లోకకళ్యాణార్థం జరిగిన కార్యక్రమమట యిది.

తర్వాత తుఫానుకు ఈ అభిషేకంతో స్వామివారు కరుణించడమే కారణం కాబోలు!

## అక్కంపేట శంకుస్థాపన

మాజీ సర్పంచ్ స్వర్గీయ ముసునూరు నారపరెడ్డి పేరుతో నిర్మింపబడనున్న అప్పర్ ప్రైమరీస్కూలు భవనానికి వెంకటాచలం బి.డి.ఓ. శ్రీ నవకోటి 15 తేదీ శంకుస్థాపనచేశారు. ఈ పాఠశాల స్థలానికి, భవనానికి నారపరెడ్డిగారి కుమారుడు శ్రీ రామకృష్ణారెడ్డి, దాత శ్రీ వై. లక్ష్మణరెడ్డిగారలు 10 వేలు విరాళమిచ్చారు. 20 వేలతో భవనం నిర్మింపబడుతుంది.

సభను శ్రీ కటారి చెంచుకృష్ణయ్య అధ్యక్షించారు. సొసైటీ అధ్యక్షుడు సిహెచ్. దశరధరామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సి. వి. శేషారెడ్డి వుపన్యసించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో అన్నివిధాల తోడ్పడుతూ, తమకు మార్గదర్శకంగా వుంటున్న సి. వి. శేషారెడ్డి సేవాభినివేశాన్ని, కార్యశీలతను శ్రీ లక్ష్మణరెడ్డి కొనియాడారు.

## అగ్నిప్రమాదం

ఒకవైపు తుఫాను, దానివెంబడే అగ్నిప్రమాదం. ప్రకృతిలీలాసం విదితంగా వుంది!

ఉదయగిరి తాలూకా తూర్పు ఎర్రబల్లి మజరా కొత్తపల్లిని 25 తేదీ అగ్నిదేవుడు తొంగిచూదాడు. 12 ఇండ్లు దగ్ధమైపోయాయి. రాత్రిసమయం; అందరూదుస్తులు ముట్టేసరికి అంటుకుండాపోయాడట!

> ## పొదిలిలో భూకంపం
>
> 25 తేదీ రాత్రి 9-30 9-45 గంటల మధ్య ఒక సెకండుకాలం పొదిలిలో భూమి కంపించినట్లు, ఆ కంపనం ప్రజలు గమనించగలిగినంతగా వుండినట్లు వొకవార్త.

## వెంకటగిరి వాసెక్టమీ

పట్టావారిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు బి కృష్ణారెడ్డి 24 తేదీ వెంకటగిరి సమితి కార్యాలయంలో 25 మందికి; 25 తేదీ డక్కిలిలో 25 మందికి- మొత్తం 50 మందికి వాసెక్టమి చేశారట. మొత్తానికి కుటుంబనియంత్రణ కార్యకలాపాలు భలేజోరుగా వున్నాయి!

## ఉదయగిరి సూపర్ బజార్

సూపర్‌బజారుకు ఎం. ఎల్ సి. శ్రీ ఆనం సంజీవరెడ్డి 13 తేదీ ప్రారంభోత్సవం చేస్తూ, నిత్యజీవితావసర వస్తువులను ప్రజలకు సరసమైన ధరలకు అందించవలసిందిగా కోరారు. వింజమూరు, దుత్తలూరులలోకూడా యిటువంటి బజార్లు నెలకొల్పవలసిందిగా సంజీవరెడ్డి సలహాయిచ్చారు. మంత్రి మహేంద్రనాథ్, ఎం. పి. జనార్దనరెడ్డి, కా[illegible]య్య, ఎం.ఎల్.ఎ చెంచురామయ్య సరసమైన వుపన్యాసాలేచేశారు. ప్రథమంలో సూపర్‌బజార్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. మజీద్ స్వాగతం చెప్పారు.

## దండగమారి
## అగ్నిమాపకదళం!

12 తేదీ కావలి 7వ వార్డులో రెండు పెద్ద గడ్డివాములు తగలబడ్డాయి. స్థానికంగావున్న అగ్నిమాపక యంత్రం చెడిపోయిందట; నేను పనిచేయలేను పొమ్మన్నది. ఫోనుచేసి పిలిస్తే నెల్లూరు దళం వచ్చింది కాని, అది దిబ్బో అయింది. గుడిసె గూడికొన జనం నోటికొచ్చినట్లు కట్టి, తలాపొకటి పెట్టుకొని మంటలు వల్లార్చారు.

ఇటువంటి దండగమారి అగ్నిమాపక దళాలెందుకు అంటాడు సాక్షి యిసివల్ కెన్నెను - జిల్లా కాంగ్రెస్ పూర్వ ప్రెసిడెంటు అయిన శ్రీ వక్కా సత్యనారాయణ గత మంత్రులొచ్చినప్పుడు మనవి చెయ్యండి!

## అప్పారావుపాళెం
## సహకార వ్యవసాయం

సహకార, సంయుక్త వ్యవసాయం సమాజపరంగా పనిచేయునని, ఒక నమ్మకం. జిల్లా కలెక్టరు అర్జునరావుగారి హయాంలో ఆనమ్మకం వమ్మవుతున్నది అప్పారావుపాళెం సంగతేచూడండి-

అప్పారావుపాళెమంటే ఆత్మకూరు తాలూకాలో పెన్నవొడ్డునవున్న గ్రామం. అక్కడ 52 ఎకరాలు 79 మంది హరిజన గిరిజనాదులకిచ్చి సహకార సంయుక్త వ్యవసాయ సంఘంలో చేర్పించారు. 60 వేల రూపాయల ఖర్చుతో 9 ఫిల్టర్‌పాయింట్లు వేసి, ఆయిల్ యింజన్లుపెట్టి నీటివసతి కల్గించారు. వ్యవసాయఖర్చులకు అప్పులిచ్చారు; విత్తనాలు గిత్తనాలు సరఫరా చేశారు; వ్యవసాయశాఖాధికార్ల సలహా సంప్రతింపులు అందుబాటు చేశారు. కొందరు పంటాబ్ 10, హైబ్రిడ్ 5 రకాల సజ్జ సాగుచేశారట; అరేడు పిలకలతోడిగి రెండడుగుల పొడవు కంకితో తలలావు తున్నఅపైరు చూపుట్టవట్టతెకులనుఆకర్షిస్తున్నదట. ఇప్పుడు కర్నాటిరాగి సాగుచేశారు; వ్యవసాయ విశ్వవిద్యాలయంవారిచ్చిన పెరుమనపల్లి రాగిరకాన్ని కూడా వేసిచూడబోతున్నారు. కొంకాయ, మంతమామిడి, బొప్పాయిచెట్లను గట్లమీద నాటుకున్నారు. మొత్తానికి ఈనాడు అప్పారావుపాళెం సహకార వ్యవసాయక్షేత్రం పచ్చగా నేత్రపర్వం చేస్తున్నది.

హరిజన, గిరిజనాది పేదవారేకాదు, చిన్నకమతాలు కలిగిన రైతులుకూడా ఇటువంటి సహకార కృషికి ప్రయత్నించదగివుంటుంది.

## వనమహోత్సవం

ఒంగోలు కిరణ్ లైవ్‌స్టాక్ ఆఫీసరు ద్వారా ఆటవికాలు చింత, సరుగుడు, తురాయి, కానుగ, కుంకుడు మొక్కలు వెయ్యి సరఫరా చేయగా; దామరమడుగు కిరణ్ బ్లాకువారు నార్తురాజుపాళెం,పాత్ అములూరు, చిన్నచెరుకూరు, పెనుబర్తి, అనికేపల్లి, కొండాయపాళెం, పెనుబల్లి, దువ్వూరు, సిద్దీపురం, సంగం గ్రామాలలోని కిరణ్ కేంద్రాల్లో నాటించారట.

నీళ్ళు పోస్తున్నారు గదా?

## వెంకనపాళెం భూదానం

బోడూరు వెంకనపాళెంలో, సర్వప్రియుడైన శ్రీ మూలంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతలో, వివాదరహితుడైన నెల్లూరు తాసిల్దారు శ్రీ పి. వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో 250 ఎకరాల మెట్ట 300 మంది పేదలకు పంపకం చేయబడింది. 50 కుటుంబాలకు యిళ్ళ స్థలాలుకూడా యిచ్చారు. వెయ్యిమంది హాజరైన ఆ సభ సంబరంగా వుండింది. బి.డి.ఓ. శ్రీ సిహెచ్. ఆదిశేషయ్య వుత్సాహంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చిల్లకూరు ఆశ్రమం

పూర్ణాశమంలో నిర్మింపబడిన పది అంకణాల వసతిశాలకు డాక్టర్ సి. ఆర్. రెడ్డి ప్రవేశోత్సవం జరుపగా, శ్రీ లక్ష్మణావధానులువారి రూపపటాన్ని శ్రీ సి. వి. కృష్ణయ్య ఆవిష్కరించారు. 'యూత్ కాంగ్రెస్' సహాయ సంపాదకుడు శ్రీ బి. సుధాకరరెడ్డి ఆశ్రమాదర్శాలను కొనియాడుతూ వుపన్యసించారు. ఆశ్రమాధ్యక్షురాలు శ్రీమతి ఎదనపర్తి ఆదెమ్మ అందరినీ మాలాలంకృతులను చేసింది.

## 700 అపరేషన్లు!



విద్యానగర్‌లో 15 తేదీ ప్రారంభమైన కుటుంబనియంత్రణ బృహత్ శిబిరంలో 28 తేదీ వరకు 700 ఆపరేషన్లు జరిగాయి. 2 తేదీ లోగా వెయ్యి సంఖ్యకు చేరాలని వారిలక్ష్యం. తుఫాను, వరదలలోకూడా ఈ కార్యక్రమాన్ని దీక్షగా నిరాటంకంగా నిర్వర్తించడం ప్రశంసనీయమైన విషయం. క్యాంపు ప్రారంభోత్సవ సందర్భ చిత్రం - శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. సచ్చిదానందమూర్తి, వాసిరెడ్డి సీతాదేవి, పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి, ఎం. పి. జనార్దనరెడ్డి, జిల్లా పౌరసంబంధశాఖాధికారి ఎం. చంద్రశేఖర్ చిత్రంలోవున్నారు.

## గ్రామీణాభివృద్ధి వారోత్సవాలు

– ఇదొక్కసరికొత్త సంబరం ప్రభుత్వాధ్వర్యంలో 2 తేదీ నుండి 8 తేదీ దాకా సమితి కేంద్రాల్లో వేడుగ్గా జరిగాయి గ్రామీణాభివృద్ధి వారోత్సవాలు.

గూడూరు సమితి తిప్పవరప్పాడులో 8 తేదీ సబ్‌కలెక్టరు శ్రీ కె. కె. బంగారు హరిజన గిరిజనులకు 17 పాడిపశువులు పంచిపెట్టారు. చెన్నూరు – ఇండియన్ ఓవర్‌సీస్‌బ్యాంకువారు యిచ్చిన ఋణాలివి.

చెన్నూరు హరిజన, గిరిజనవాడల్లో కొత్తగా స్థాపించబడిన ప్రాథమిక పాఠశాలలను శ్రీ బంగారు ప్రారంభించారు. చేనేతకారులకు నూలు కొనుగోలుకు తలా రూ. 1000 ల లెక్కన ఐ. ఓ. బి. వారిచ్చిన రూ. 18000 లను సబ్‌కలెక్టరు పంచిపెట్టారు.

* * *

కావలి ఇందిరా కాలనీని 2 తేదీ రోటరీ వారు దత్తత తీసుకున్నారు. దత్తస్వీకారోత్సవాన్ని 2 తేదీ ఆర్. డి. ఒ. శ్రీ సి. ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు 65 మంది పిల్లకాయలకు వాక్సినేషన్లు, 50 మందికి దంతచికిత్స ఉచితంగా చేయించారు.

అప్పట్నుంచి వరసగా ప్రతిరోజూ ఒక కార్యక్రమం వుండింది: 3 తేదీ తాళ్ళపాళెంలో ఎన్ ఎస్.ఎస్. క్యాంపు; 4 తేదీ జలదంకిలో పేదపిల్లకాయలకుగాను ఒక రాత్రి పాఠశాలను ప్రారంభించారు.

తర్వాత చలంచర్ల,చిన్నక్రాక, బ్రాహ్మణక్రాక గ్రామాల్లో మిగులుభూముల పంపకాలు, పట్టాలు ఋణాల పంపకాలు వగైరా ప్రభుత్వ కార్యక్రమాలు యథావిధిగా జరిగాయి చెన్నాయపాళెంలో సహకార వ్యవసాయ సంఘానికి అప్పులు, సిండికేట్ బ్యాంకువారి స్వయం ఉపాధికల్పన ఋణాలు యిచ్చారు; ఒక ఎలిమెంటరీ స్కూలును ప్రారంభించారు. మోర్లవారిపాళెం, తుమ్మలపెంట గ్రామాల్లో సహకార వ్యవసాయసంఘాలకు స్టేట్ బ్యాంకు వారి అప్పులు యిచ్చారు.

* * *

కోవూరు ఉత్సవాలు పకడ్బందీగా జరిగాయి. చెర్లోపాళెం, వేగూరు, ఇనమడుగు, కోవూరు, మానేగుంటపాడు బలహీన వర్గాల వారికి 127 పాడిపశువులను యిచ్చారు. బుచ్చి సమితిలో 98 పాడిపశువులను యిచ్చారు. గుర్రాలదిన్నె, దండిగుంట హరిజనవాడల్లో పాఠశాలా భవనాలకు రిబ్బను కత్తిరించారు. తాలూకా మొత్తంమీద ఈ వారోత్సవాల్లో 1189 ఇళ్ళస్థలాల పట్టాలు పంచారట.

ఆరోజు కోవూరులో కలెక్టరు శ్రీ అర్జునరావు, ఎస్. పి. శ్రీ ద్వివేదిగారలు రూ 1,25,000 ల ఖర్చుతో నిర్మింపబోయే రెండు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకు పునాదిరాళ్ళు వేశారు. హాస్టళ్ళు నిర్మించనున్న 4 ఎకరాలలో శ్రీ కాటంరెడ్డి రామరెడ్డి, సరస్వతమ్మగారలు కొంత స్థలాన్ని దానం చేశారట. అంతే పుణ్యం మూటకట్టుకున్నారన్నమాట.

* * *

నెల్లూరు తాలూకా పిడతాపోలూరు, కృష్ణాపట్నం, పైనంపురం, మామిడిపూడి, కసుమూరు, తోటపల్లిగూడూరు, వెంకనపాళెం, నర్వేపల్లి, మనుబోలు, పిడూరు గ్రామాల్లో 506 ఎకరాల మెట్ట, 37 ఎకరాల మాగాణి మిగులు భూములను బలహీనవర్గాలకు పంచారు. పేద హరిజనులకు గడ్డలేనా, పప్పులేనా, అప్పనప్పలేనా విరివిగా యివ్వబడ్డాయి.

* * *

రాపూరు తాలూకాలో రూ. 91,000 ల ఖరీదుచేసే 91 ఎద్దులను, 12 జతల దున్నపోతులను, 30 వేల విలువచేసే గొర్రెలను 126 మందికి యిచ్చారు. తొమ్మిది గ్రామాలలో బావులు త్రవ్వించుకోడానికి సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థవారు రు. 59,612 లు మంజూరుచేశారు.

పొదలకూరు సమితిలోని 12 హరిజనవాడలలో ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించబడ్డాయి.

* * *

సూళ్ళూరుపేట తాలూకాలో 250 మంది హరిజనులకు, 127 మంది గిరిజనులకు, 189 మంది వెనుకబడిన కులాలవారికి ఇళ్ళస్థలాలివ్వబడ్డాయి. 68 మంది హరిజనులకు 79 ఎకరాలు, 58 మంది గిరిజనులకు 65 ఎకరాలు పంచిపెట్టారు

## సిండికేట్ బ్యాంకి అప్పులు

అరఎకరం మొదలు ఒక ఎకరాలోపువున్న గుండ్లపాళెం సన్నకారు రైతులు 30 మందికి నెల్లూరు సిండికేట్ బ్యాంకి తక్కువ వడ్డీకి 14 వేల రూపాయలు అప్పులిచ్చింది. ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో వుత్సాహి, సహాయశీలి అయిన ఫీల్డ్ ఆఫీసరు శ్రీ డి. వి. జగన్నాథరావు మాట్లాడుతూ అప్పులు సకాలంలో చెల్లించవలసిందిగా కోరారు. బ్యాంకి జిల్లా డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. ఎస్ బలాల్ యిన్ని ప్రదానంచేస్తూ కష్టపడి పనిచేసి ఆదాయాన్ని పొంది అప్పులు క్రమంగా చెల్లించవలసిందిగా ప్రోత్సహించారు. మేనేజరు శ్రీ పి. వి. హెగ్డే సభకు అధ్యక్షత వహించారు.

బ్యాంకుద్వారా ఈ సహాయం చేయించిన వుపకారి శ్రీ చిల్లకూరు రమణారెడ్డి

# 2 కోట్లు నష్టం

(5-వ పేజీ తరువాయి)

| | |
|---|---|
| సూళ్ళూరుపేట | 47 |
| వెంకటగిరి | 4 |
| గూడూరు | 13 |
| రాపూరు | 3 |
| నెల్లూరు | 36 |
| (కాల్వల గండ్లతో కలిపి) | |
| కోవూరు | 29 |
| కావలి | 11 |
| ఉదయగిరి | 1 |

మైనరిరిగేషన్ చెరువులెన్ని తెగింది వార్త అందలేదన్నారు.

జిల్లా మొత్తమ్మీద 12,782 ఇళ్ళు వరద పాలయ్యాయని; హెచ్చుతక్కువ 84 లక్షల రూపాయలు నష్టమయ్యాయని; దాదాపు 65 వేలమంది నిరాశ్రయులయ్యారని తేల్చారు. తాలూకావారీగా ఇళ్ళనష్టం ఇదీ–

| | |
|---|---|
| సూళ్ళూరుపేట | 7500 |
| గూడూరు | 1000 |
| రాపూరు | 58 |
| వెంకటగిరి | 322 |
| నెల్లూరు | 1671 |
| కోవూరు | 2174 |
| కావలి | 57 |

వెయ్యి పశువులు, నాలుగువేల గొర్రెలు అంతు లేకుండా పోయాయి; వాటి విలువ షుమారు 10 లక్షలుండవచ్చు.

ఈ వరద వెల్లువకు జిల్లా ఎంతగా నష్టపోయిందనేది ఇదమిత్థంగా తేల్చిచెప్ప సమయం కాకపోయినా, ఇంచుమించు 2 కోట్ల రూపాయల వెల్లువపాలై వుండవచ్చునని అధికారిక అంచనా.

జననష్టం సంఖ్య 7 అని అధికార వర్తమానం సూళ్ళూరుపేటలో ఐదుగురు, కనుపూరులో ఒకపిల్లవాడు, గూడూరుతాలూకా విందూరు కండ్రిగలో ఒక అరుంధతీయుడు. పోలిపాటి పెంచలయ్య అనే ఆ అరుంధతీయుడు 19 తేది సాయంకాలం విందూరు ఏరు దాటుతుండగా కొట్టుకపోయాడట. ఇదిగాక మాకు మరొక రెండు దావువార్తలందాయి. పేదూరు స్త్రీ మరణం గూర్చి పోయినవారం వ్రాశాము. మరొకటి– నెల్లూరు తాలూకా మాదరాజగూడూరులో 11 ఏళ్ళ బాలుడి మరణం. 16 తేది రాత్రి పూరిల్లుకూలగా ఆ బాలుడు చనిపోయాడు; ఇంట్లోని మిగతావారు గాయపడి ఆస్పత్రిలో చేర్చబడ్డారు. వాళ్ళు గమళ్ళ కులస్తులట

నెల్లూరు, కోవూరు తాలూకాలలో 15 వేల ఎకరాలు మునకకు లోనయ్యాయని; వాటిలో 3 వేల ఎకరాలు మాత్రం తేరుకో వచ్చునని మంత్రి వెంకటరెడ్డిగారు తెలియజేశారు. మిగతా 12 వేల ఎకరాల్లో మళ్లీ నాట్లు వేసుకోవల్సిందే. అందువల్ల దాదాపు 48 లక్షల రూపాయల నష్టం వుండవచ్చునట. జిల్లాలో షుమారు 500 ఎకరాలు ఇసుకమేట పెట్టి వుంటుందని వెంకటరెడ్డిగారి లెక్క.

స్వర్ణముఖి, కలకాల్వ మరమ్మతుల మాట అటుంచి, పి. డబ్ల్యు. డి. చెరువుల రిపేర్లవరకే ఎత్తుకుంటే ఎంత లేదన్నా 25 లక్షల రూపాయలు కావల్సి వుంటుందని కలెక్టరు ఊహ.

వరద బాధితులను ఆదుకోడానికి కనీసం రెండులక్షలైనా కావాలని కలెక్టరు అన్నారు. ముఖ్యమంత్రి 50 వేల రూపాయలు మంజూరు చేశారు. నెల్లూరు–క్యాథలిక్ చర్చి బిషప్ 3 వేలు, రెడ్ క్రాస్ వారు 3 వేలు యిచ్చారు; వెల్ఫేర్ ఫండు నుంచి కలెక్టరు 5 వేలిచ్చారు. మిగతా మొత్తాన్ని దాతలు, సేవాసంస్థలు పూరించాలని మంత్రి, కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

సూళ్ళూరుపేట, గూడూరుతాలూకాల్లో వరద ప్రాంతాలకు, వరద బాధితులకు సహాయం చేయడంలో తాసిల్దార్లు శ్రీ సి.హెచ్. సత్యనారాయణ, శ్రీ బి. పార్థసారథి నిర్విరామంగా చేసినకృషిని కలెక్టరు శ్లాఘించారు. పి. డబ్ల్యు. డి. పోలీసు శాఖకూడా చురుగ్గా పనిచేశాయని కలెక్టరు అన్నారు. పొగడ్తలు కాదుకానీ, సత్యనారాయణ, పార్థసారథిగార్లు చేసినకృషి నిజంగా అభినందనీయం. వారిని ప్రభుత్వం అవార్డులతో సత్కరించడం సముచితంగా ఉంటుంది. సూళ్ళూరుపేటలో వెల్లువ ధాటికి 50 కుటుంబాలవారు ఇళ్ళ కప్పుల మీద చేరి లబోదిబోమంటుంటే, తాసిల్దారు సత్యనారాయణ తెప్పలు వంపించి వారిని సురక్షితంగా గట్టుకు చేర్పించారట ప్రశంసనీయమైన సేవకదా అది?

* * *

తాలూకాలనుంచి అందిన సమాచారం ఇదీ–

సూళ్ళూరుపేటతాలూకాలోని మొత్తం 160 గ్రామాలకుగాను 146 గ్రామాలు వరదలకు దెబ్బతిన్నాయని తాసిల్దారు అంచనా. ఆ ద్రవ్య నష్టం ఉరామరిగ్గా 15 లక్షలా 87 వేలు వుండవచ్చునట. తెగిపోయిన 48 పి. డబ్ల్యు. డి. చెరువుల (కలెక్టరు 47 అన్నారు) మరమ్మత్తుకు 16 లక్షలా 35 వేలు కావల్సి వుంటుందట

తాలూకా మొత్తానికి 104 మైనరిరిగేషన్ చెరువులు తెగిపోయాయని; వాటి రిపేర్లకు 7 లక్షలా 48 వేలు కావల్సివుంటుందని వారి అంచనా

18 లక్షలా 42 వేల రూపాయల విలువచేసే పంట నష్టమై వుంటుందట. 4301 ఎకరాల్లో వరి, 90 ఎకరాల్లో వేరుశనగ దెబ్బతిన్నవంటున్నారు ఈ తాలూకాలోనే 7 మంది చనిపోయారట (కలెక్టరిచ్చిన లెక్క 5)

వరదబాధితులకు కలెక్టరుగారు 6 లక్షలు మంజూరుచేశారు ఆపంపకం జరుగుతూంది కటుగుడ్డలతో బాధపడిన వారికిగాను 4 వేల పంచెలు, వెయ్యి చీరలు వ పాకలు ఇళ్ళు కట్టుకోడానికి ఆదవులనుంచి 11 వేలస్తంభాలు తెప్పించేఏర్పాటు చేశారట.

* * *

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి గూడూరు, సూళ్ళూరుపేటతాలూకాలు పూదినప్పి, ఒక్క సూళ్ళూరుపేటతాలూకా చెరువు మరమ్మత్తులకే 27 లక్షల రూపాయలు కావల్సిఉంటుందని అంచనా వేశారు పి. డబ్ల్యు. డి చెరువులకు వెంటనే రొట్టెకట్టు (రింగ్ బండ్) కట్టి, పంటల్ని కాపాడాల్సిందిగా ఇంజినీర్లను కోరారు కాళంగి వరదలవల్ల దాదాపు వెయ్యి ఎకరాల మాగాణి ఇసుకపాలైందని; గొల్లమూలగు, వెలగలవాగు గ్రామాల్లోనే 800 ఎకరాలు నష్టపోయాయని మంత్రి చెప్పారు.

* * *

గూడూరు శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పత్రికా ప్రకటనలు గుప్పించారు. స్వర్ణముఖి, కల్లకాల్వ, మామిడికాల్వ పొర్లుకట్టలు తెగడంతో గూడూరుతాలూకాకు కలిగిన నష్టాన్ని వివరిస్తూ, దానికి వెంటనే 'మరమ్మత్తు' చేయించకపోతే ఇంకా నష్టం వుంటుందన్నారు. రోడ్లు పూర్తిగా నాశనమై పోయాయని; వేల సంఖ్యలో ఇళ్ళు కూలిపోయాయని; నిరాశ్రయులకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. శిస్తులు, గిస్తుల వసూళ్ళు ఆపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇంకో ప్రకటనలో యాకసిరి పెద్ద చెరువునకు బుంగలు గండ్లుపడ్డాయని; యాకసిరి పంచాయితీలోని పాలిమిట్టలో రక్షిత మంచినీటి పథకపు బావి కూలిపోయిందని; పైపులైను దెబ్బతిన్నాయని; దాన్ని ప్రభుత్వం బాగుచేయించాలని కోరారు.

గూడూరు సమితి మాజీఛైర్మన్ శ్రీ సి.సి. ఆర్. గోపాలరెడ్డి – చిలమత్తూరు, కావులూరు, కూచివాడ, చిల్లకూరు, బూదనం మొదలగు గ్రామాలు పూర్తిగా జలమయమై బాహ్యప్రపంచంతో సంబంధాలు లేకుండా పోయాయని; స్వర్ణముఖినుంచి చిలమత్తూరు వగైరా గ్రామాలకు వచ్చే ఏటికాల్వ దెబ్బతినడంవల్ల 800 ఎకరాలపంట నష్టమయ్యేట్టుందని; కరుగొండ, మానమాల వగైరా చోట్ల ఇసుకమేటలుపెట్టి అపారనష్టం కల్గిందని ఒక ప్రకటన పంపారు; సహాయం కోరారు.

* * *

వెంకటగిరి తాలూకాకు ఒకవిధంగా ఈ అతివృష్టి నష్టదాయకం, మరొకరకంగా లాభదాయకం. 9 పి. డబ్ల్యు. డి.

—తరువాయి 7 వ పేజీలో


# ఉదారమయిన బహుమతులు పొందండి!

మా ఎంపోరియమునందు

## 76 నవంబరు మాసమున

ఏ తేదినాడైన వస్త్రములు కొనువారికి ఉచితముగా ఆ తేదిన వారు కొనిన మొత్తములో సగభాగము విలువకు వస్త్రరూపముగ బహుమతి యివ్వబడును.

మావద్ద కొనుగోలుచేయు ప్రతివ్యక్తికి ఆ తేదిగల బిల్లునిచ్చెదము.

మాసాంతమున ముప్పదితేదులను లాటరీ వేయబడును. ఒక అదృష్ట నెంబరును విరితీసి ఆ తేదిన కొనుగోలు చేసినవారందరికి బిల్లుప్రకారం సగము విలువకు వస్త్రములు ఉచితముగా యివ్వబడును.

ఈ సదవకాశమును ఎల్లరు వినియోగించుకోవచ్చును.

# సిల్వరు శారీ ఎంపోరియం

చిన్నబజారు — నెల్లూరు

టెలిఫోన్ : 133.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A P.)